జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 330 | హైదరాబాద్, సెప్టెంబరు 21 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# చరిత్ర ఘనం.. పరిస్థితి అధ్వానం..

## ఓయూ హాస్టల్ విద్యార్థుల వెతలు..



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: చరిత్ర ఘనం.. పరిస్థితి అధ్వానం అన్నట్లుగా తయారైంది ఉస్మానియా యూనివర్సిటీ పరిస్థితి. శిథిలమైన బిల్డింగులు, పెచ్చులూడుతున్న పై కప్పులు, కంపు కొడుతున్న హాస్టళు .. ఉడికీ ఉడకని తిండి... ఇలా ఓయూ విద్యార్థులు పడుతున్న తిప్పలు ఒకటీ రెండూ కాదు. దశాబ్దాల క్రితం నిర్మించిన పురాతన భవనాల్లో ఓయూ హాస్టళ్లు కొనసాగుతున్నాయి.వాటిలో చాలా వరకు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. సీ హాస్టల్ మెస్ డైనింగ్ హాల్ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. విద్యార్థులు భోజనం చేస్తున్న సమయంలో పై పెచ్చులు ఊడి పడ్డ సందర్భాలు ఉన్నాయి. బిల్డింగ్?పై నిల్వ ఉన్న వర్షపు నీరు ఉరుస్తుండంతో బురదమయంగా మారింది. హాస్టల్ కిచెన్లు చెత్తా చెదారంతో నిండిపోయినా పట్టించుకునే నాథుడే లేదు. వైరింగ్ పాతది కావడంతో కరెంట్ వైర్లన్నీ గోడలకు వేలాడుతున్నాయి. ఇక ఏ గోడను ముట్టుకున్నా పెచ్చులు పెచ్చులుగా ఊడి వస్తున్నాయి. సీ హాస్టల్ మెస్ లో సీటింగ్ కెపాసిటీ విద్యార్థుల సంఖ్యకు తగ్గట్లుగా లేదు. ప్యూరిఫైయర్ నుంచి వచ్చే నీటిని స్టోర్ చేసే ట్యాంకుల పైన దుమ్ము పట్టిపోయాయి. ట్యాంకుల లోపల సైతం మట్టి పేరుకుపోయింది. గత్యంతరంలేని పరిస్థితుల్లో విద్యార్థులు అవే నీటిని తాగుతున్నారు. ఇక ఫుడ్ విషయానికొస్తే ఉడికీ ఉడకని అన్నం, రుచీపచీ లేని కూరలతోనే సరిపెట్టుకుంటున్నామని విద్యార్థులు అంటున్నారు. ఏ అధికారికి ఫిర్యాదు చేసినా.. చేస్తాం చూస్తాం అంటున్నారే తప్ప ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఏనాటికైనా బహుజనులకు

# ధైర్యం బాబాసాహెబే...



ఇప్పటికీ,ఎప్పటికీ బహుజనుల ధైర్యం, బహుజనుల దిశ, దశ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కరే.నేడు దేశంలో జరుగుతున్న సంఘటలను గమనిస్తుంటే భవిష్యత్తులో ఆయన ఆశయాలు అందిపుచ్చుకున్న బహుజనులు రాజ్యాధికారం సాధించడానికి బలమైన ఆయుధాలుగా మారనున్నాయి..అంబేద్కర్ జీవించి ఉన్న కాలంలోనే కాదు , మరణించిన పిదప కూడా సమాజాన్ని ప్రభావితం చేసే శక్తిగా ఆవిర్భవించాడు అనేది నగ్న సత్యం..ధీక్షాభూమి , చైత్యభూమి , రాజగృహ , జన్మ స్థలం , తదితర ప్రాంతాలు లక్షలాదిమంది దర్శించుకునే సందర్శన క్షేత్రాలుగా మారాయి..ప్రపంచంలో మరెవరికి లేనన్ని విగ్రహాలు ఒక్క అంబేద్కర్ కే వెలిశాయి... ఎన్నో స్మారక కట్టడాలు , పార్కులు , మ్యూజియంలు ఆయన పేరుతో వెలిశాయి... కొన్ని వేల పుస్తకాలు అంబేడ?్కర్ పేరుతో ప్రచురితమవుతున్నాయి... దేవుళ్ళ చిత్రపటాల మాదిరిగా తమ ఇండ్లలో అంబేద్కర్ చిత్ర పటాలను పెట్టుకుంటున్నారు అంటే ప్రజల గుండెల్లో అంబేద్కర్ స్థానం ఎంతగా ఉందొ అర్థం చేసుకోవచ్చు..

(మిగతా 2లో..)

## రాష్ట్రంలో భూరికార్డుల ప్రక్షాళన

# పెద్ద మోసం

## భూదందాలకు సీఎం కేసీఆరే రూపకర్త: ఈటెల



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో అక్రమ భూదందాలకు సీఎం కేసీఆరే రూపకర్త అని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. రాష్ట్రంలో భూరికార్డుల ప్రక్షాళన పెద్ద మోసమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో భూరికార్డుల సమస్యలే ఉన్నాయని.. సీఎం కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థను ఆగం చేశారని మండిపడ్డారు. భూరికార్డుల తిప్పలు లేకుండా చేస్తానని కేసీఆర్ గొప్పలు చెప్పారని..రెవెన్యూ రికార్డులు బాగా చేశారని ఉద్యోగులకు నెలజీతం బోనస్ కూడా ఇచ్చారన్నారు. ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చేసరికి తప్పంతా ఉద్యోగులదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ధరణితో లక్షల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఈటల రాజేందర్ అన్నారు. ధరణిలో తప్పులతడకగా భూముల వివరాలు ఉన్నాయని.. 18లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు చెప్పారు. ధరణి పోర్టల్ రైతుల కోసం పెట్టారా..లేక డబ్బులు సంపాదించడానికి పెట్టారా అని ప్రశ్నించారు. (మిగతా 2లో..)

# 'ఈనాడు' గురివింద గింజ నీతి!



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:రామోజీరావు, ఆయన ఆధ్వర్యంలో నడుస్తున్న మార్గదర్శి ఫైనాన్షియర్ సంస్థకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ ప్రముఖ వార్తను రామోజీరావు నేతృత్వంలోని ఈనాడు మీడియా విస్మరించింది. లోకం బొక్కలు వెతికి మరీ వార్తలు వండే ఈనాడు... తమ అధిపతి మోసగింత సమాచారం ఎవరికీ తెలియవద్దని ఆశించింది. అయితే ఈనాడు పత్రిక రాస్తేనో, చూపుతేనో వాస్తవాలు తెలియని రోజులకు కాలం చెల్లింది.అనేక రకాల మీడియా సంస్థలు పుట్టుకొచ్చాయి. ఒకటి కాకపోతే, మరో సంస్థ వాస్తవాల్ని బయటికి తీసేందుకు ముందుకొస్తున్నాయి. మార్గదర్శి ఫైనాన్షియర్‌ను అడ్డు పెట్టుకుని ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా రామోజీరావు రూ. 2,600 కోట్లను డిపాజిట్ల రూపంలో వసూలు చేశారు. రామోజీరావు మోసపూరిత వ్యాపారం చేస్తారంటే ఎవరూ నమ్మలేదు. కానీ నాటి కాంగ్రెస్ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ లోతుల్లోకి వెళ్లి, మోసాన్ని వెలికి తీశారు. చివరికి ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకూ చేరింది.రాష్ట్ర విభజనకు కేవలం ఒక్కరోజు ముందు తనపై నమోదైన కేసును ఉమ్మడి హైకోర్టులో రామోజీరావు కొట్టి వేయించుకున్నాడని ఉండవల్లి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ కేసు అసలు సూత్రధారి, పాత్రధారి అయిన తనకు ఈ విషయం ఏడాది తర్వాత తెలిసిందని ఆశ్చర్యంతో ఆయన చెప్పడం విన్నాం.ఆర్బీఐ చట్ట నిబంధనలకు విరుద్ధంగా రూ. 2,600 కోట్లను డిపాజిట్ల రూపంలో వసూలు చేసిన మార్గదర్శి ఫైనాన్షియర్‌తో పాటు దాని అధినేత రామోజీరావును ప్రాసిక్యూట్ చేయాలని నాంపల్లి మొదటి అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన ఫిర్యాదును కొట్టి వేస్తూ ఉమ్మడి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌తో పాటు రామోజీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందిస్తూ ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు, మార్గదర్శి ఫైనాన్షియర్, రామోజీరావులకు నోటీసులు జారీ చేసింది. (మిగతా 2లో..)

## మునుగోడు అభ్యర్థి ప్రకటన

# ఈసి నోటిఫికేషన్ తరువాతే..

## మునుగోడుపై తేల్చేసిన కేసీఆర్..



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:మునుగోడు అభ్యర్థి విషయంలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దాదాపుగా ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలతో సమావేశమైన కేసీఆర్.. ఈ రోజు అభ్యర్థిని ప్రకటిస్తారనే చర్చ జరిగింది. కానీ అభ్యర్థి ప్రకటన విషయంలో కేసీఆర్ మరోసారి వేచి చూసే ధోరణితో ఉన్నట్టు తెలుస్తోంది. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేరును మునుగోడు అభ్యర్థిగా దాదాపు ఖరారు చేసిన కేసీఆర్ .. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాతే అభ్యర్థి పేరును అధికారికంగా ప్రకటించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలతో సమావేశమైన అనంతరం సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డితో ఈ అంశంపై సమాలోచనలు జరిపినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇదే విషయాన్ని ఆయన జగదీశ్ రెడ్డికి స్పష్టం చేశారని.. అప్పటివరకు పార్టీ లైన్‌లోనే ఎన్నికల ప్రచారం చేయాలని ఆయనను ఆదేశించారని టీఆర్ఎస్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.మరోవైపు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని (మిగతా 2లో..)

# ఏసీబీకి చిక్కిన "బుల్లెట్ బండి" పెళ్లికొడుకు

### లంచం తీసుకుంటుండగా చెక్‌పెట్టిన అధికారులు



బడంగ్ పేట్ ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి అశోక్ రూ. 30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఓ ఇంటికి సంబంధించిన పర్మిషన్ కోసం లంచం తీసుకుంటుండగా ఏసీబీ వలవేసి పట్టుకుంది. అతడి నివాసంలో కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. గతంలో ఓ పెళ్లి ఊరేగింపులో బుల్లెట్ బండి సాంగ్‌కు డ్యాన్స్ చేసి ఫేమస్ అయిన ఓ యువతి భర్తే అశోక్ కావడం విశేషం.

## వీఆర్ఏల సమస్యకు పరిష్కారం చూపుతాం: కేటీఆర్



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో గత కొద్ది రోజుల నుంచి ఆందోళన నిర్వహిస్తున్న వీఆర్ఏలతో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వీఆర్ఏలకు ఇచ్చిన హామీల అమలుకు సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో ఉన్నారని స్పష్టం చేశారు. త్వరలోనే వీఆర్ఏల సమస్యకు పరిష్కారం చూపుతామని చెప్పారు. ప్రభుత్వం, వీఆర్ఏలు వేర్వేరు కాదని పేర్కొన్నారు. వీఆర్ఏలో ఆందోళనలు విరమించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.తమ సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి కేటీఆర్‌కు వీఆర్ఏ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని మంత్రిని కోరామని వారు పేర్కొన్నారు. వీఆర్ఏల సమస్య 25 వేల కుటుంబాలతో ముడిపడి ఉందని చెప్పారు.

# ఓట్ల కోసం అబద్ధాలు చెప్పే పార్టీల మాటలు నమ్మొద్దు :హరీశ్ రావు

సిద్దిపేట,ప్రజాపాలన ప్రతినిధి: ఓట్ల కోసం జూటా మాట్లాడే పార్టీల మాటలు నమ్మొద్దు అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. కొండపాక మండలంలో మంత్రి హరీశ్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఆసరా నూతన పెన్షన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒకప్పుడు ట్యాంకర్లతో చెరువులు నింపుకున్న పరిస్థితులు ఉండేవి.కానీ, నేడు తెలంగాణ రాష్ట్రంలో చెరువులన్నీ నిండు కుండలా మారాయన్నారు. తాగడానికి గుక్కడు నీళ్లు లేక కష్టపడ్డ సిద్దిపేట జిల్లా ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రాజెక్ట్‌ల నిర్మాణాలపై ప్రతిపక్షాలు గ్లోబల్ ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. (మిగతా 2లో..)





## ఎవరికి వారు - నేనే అంబేద్కర్ అనుకుంటున్న అభినవ అంబేద్కర్ లు....

నేనే అంబేద్కర్!బాబాసాహెబ్ అంతటి వాడివి కావాలి అనుకోవడం తప్పుకాదు. ఓ యుగపురుషుడు స్థాయిని చేరుకోవాలి అని నువ్వు పెట్టుకునే గోల్ అల్టిమేట్... అందుకు మామూలు అభినందనలు చాలవు. కానీ అంతకు ముందు నువ్వు అతని ఆలోచనల అనుచరుడిగా ఎదగాలి.
అది అంత తేలిక కాదు! అదే ఓ పెద్ద మైలురాయి.
ఇప్పటికే అక్కడకు చేరుకునే ప్రయత్నంలో నిఖార్సయిన అంబేద్కర్ వాదులు ఆయన ఇచ్చిన కారవన్ నే ఇంకా సరిగా లాగా లేక తోటి మిత్రుల ఆసరా కోసం వేచి చూస్తున్న వారు ఎందరో అదే మార్గం లో వెళ్తున్నారు....
గుర్తు పెట్టుకో...అది అంత తేలిక కాదు!ఆ క్రమంలో ఎన్నో మలుపులు ఉంటాయినిన్ను మెచ్చే వారు ఉంటారు, నిన్ను అనుసరించే వారు వస్తారు, నిన్ను అభిమానించే వారు వుంటారు,
వీరు నిన్ను ప్రోత్సహించే మిత్రులు!
అసలు అంబేద్కర్ ను తెలుకోడానికి సాహసించలేని వారు ఉంటారు, అతని గురించి చదివే సహనం లేని వారు ఉంటారు, అతను చెప్పిన విషయాలను అర్థం చేసుకునే విజ్ఞత లేని వారు ఉంటారు, నీలాగా అతని అనుచరుడిగా నడవలేని వారూ ఉంటారు. వీరే నీ దారిలో ప్రమాదకరమైన వారు. నిన్ను నీ దారి నుండి మళ్లించడానికి నువ్వే అంబెద్కర్ వి అంటారు.
గుర్తు పెట్టుకో...
ఇంకా నువ్వు ఓ యుగ పురుషుడిని తెలుసుకునే దారిలో నే ఉన్నావు అని! ఇప్పుడే నీ మనసులో రాసి పెట్టుకో... అనుసరించే మార్గంలోనే పోల్చుకున్నావంటే నీ దారి పెడదారి పట్టిందని. నువ్వు మళ్ళీ అనుచరుడిగా మొదటి అడుగు నుండీ మొదలుపెట్టాలని!నీ దారిని మళ్లిస్తున్నా వారికి తెలియ చెప్పు వారి సావాశంలో నువ్వు ఇంకా బాబాసాహెబ్ అనుచరుడివే కాలేక పోయావని!నిన్ను కలుపుకు పోయే అనుచరుల బృందం నీకోసం స్నేహ హస్తం అందిస్తుంది...
విజ్ఞత కోల్పోయి నువ్వే అంబేద్కర్ అని అనుకుంటే,ఈ ఆలోచనను సమర్థించు కున్నప్పుడే నువ్వు బాబాసాహెబ్ కు ఓ సామాన్య అనుచరుడువు అయ్యే అర్హతను కూడా కోల్పోయావని తెలుసుకో! బాబాసాహెబ్ ను గౌరవిస్తున్నాము అభిమానిస్తున్నాము అనుకున్నవరే ఇలా తప్పుదోవ పడితే ఇక ఆయన్ను ద్వేషించే వారికి కొత్త దారులు చూపిస్తున్నట్లు... ఆపై నష్టపోయేది ఎవరు?

..సంధ్య

## వృద్ధ దంపతులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి: తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి ):వృద్ధ దంపతులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పంజాగుట్ట లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వృద్ధ దంపతులను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, చింతల నీలకంఠం, ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనెల కుమారస్వామి లు పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండలం పులుమామిడి గ్రామానికి చెందిన యాదయ్య దంపతులకు గల మూడు ఎకరాల భూమిని తమకు అమ్మివేయాలంటూ టిఆర్ఎస్ నేత రామకృష్ణారెడ్డి వారిపై విచక్షణారహితంగా దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఒక ప్రజా ప్రతినిధి భర్తగా ఉండి ప్రజల యోగక్షేమాలు తెలుసుకోవాలి కానీ రాజకీయాన్ని ఉపయోగించుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దౌర్జన్యాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం దీనిపై స్పందించి రామకృష్ణారెడ్డి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏ ముదిరాజు బిడ్డకు ఆపద కలిగిన తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముదిరాజ్ కులానికి రాష్ట్రంలో నాలుగు స్తంభాలము అని చెప్పుకుంటూ తిరుగుతున్న ఆ నలుగురు పెద్ద మనుషులు ఈ విషయంలో స్పందించకపోవడం విచారకరమని అన్నారు.అలాగే ముదిరాజ్ కుల సంఘాల పెద్దలు యాదయ్య కుటుంబానికి అండగా నిలబడి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

## ఓట్ల కోసం అబద్దాలు చెప్పే పార్టీల మాటలు నమ్మొద్దు :హరీశ్ రావు

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో ఏడాదికి రెండు సార్లు వరి పంట సాగు అవుతుందని పేర్కొన్నారు. నేడు దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు.నాడు ఉపాధి కోసం వలస వెళ్లిన తెలంగాణలో నేడు వలస కూలీలు వచ్చి జీవనోపాధి పొందుతున్నారని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అని ప్రశ్నించారు.తెలంగాణలో అమలవుతున్న ఉచిత సంక్షేమ పథకాలు రద్దు చేయాలని బీజేపీ వాళ్లు అనడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ దవాఖానలల్లోనే మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతాయన్నారు. అనంతరం జప్తి నాచారంలో రూ.50లక్షలతో ఎసీ,గౌడ సంఘం భవనాలు మంజూరు చేశారు.

## ఏనాటికైనా బహుజనులకు
# ధైర్యం బాబాసాహెబే...

(మొదటి పేజీ తరువాయి)

జై శ్రీరాం అనే పలకరింపు మాదిరిగా "జై...భీమ్"అనే పిలుపు పలకరింపుగా మారింది... ప్రపంచ వ్యాప్తంగా ఒక్క దినంలో అత్యదిక సార్లు జనం ఉచ్చరించుకునే పదం జై...భీమ్ అని ఫేస్ బుక్ వ్యవస్థాపకుడు జుకర్ బర్గ్... ప్రకటించిన విషయం తెలిసిందే ... అంబేద్కర్ జయంతులను ప్రభుత్వాలే కాదు ప్రజలు కూడా గొప్పగా జరుపుకుంటున్నారు... గాంధీ , నెహ్రూ జయంతులు ఒక్క రోజు మాత్రమే జరుపుకుంటుంటే అంబేద్కర్ జయంతులు ఏడాది పొడవునా జరుపుకుంటున్నారు... రాజకీయపార్టీలు కూడా అంబేద్కర్ జయంతి ని తప్పకుండా చేయక తప్పని పరిస్టితికి నెట్టబడ్డాయి...ప్రపంచంలో వున్న మతాలు , సంస్థలు , నాయకులు , విశ్వ వ్యాప్తం కావడానికి అధికారం ధనం , దండయాత్రలు , ప్రచారం కారణమయ్యాయి... అయితే వాటి అవసరమే లేకుండా కేవలం జ్ఞానంతోనే విశ్వ వ్యాప్తం అయిన వ్యక్తి ఒక్క డా.బి.ఆర్.అంబేద్కర్మాత్రమే...కొలంబియా యూనివర్శిటి నెలకొల్పి 250 సం? లు అయిన సందర్భంగా 2013లో "ప్రపంచ మేధావులలో ప్రధముడు" ఎవ్వరని కేంబ్రిడ్జి నిర్వహించిన సర్వేలో అంబేద్కరే ప్రధముడుగా నిలిచారు... అలాగే 200 దేశాలు సభ్యత్వం కల్గిన ఐక్యరాజ్యసమితి 2019న డా??బీ.ఆర్.అంబేద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దినంగా ప్రకటించి ఆయన జయంతిని పండుగలా జరుపుకున్నారు...ఆ విధంగా అంబేద్కర్ పేరుతో సభలు , సమావేశాలు ,ధర్నాలు , నిరసనలు జరగని రోజు లేదంటే ఆశ్చర్య పడనవసరం లేదు... అంబేద్కర్ ని దూషించినా , విగ్రహాలను కించపరిచేలా ఏ ఒక్క ఘటన జరిగినా దేశం భగ్గుమంటుంది... బాబసాహెబ్ ఆశయాలతో ముందడుగు వేస్తున్నారు నేటి యువత...అంబేద్కర్ ని బహుజనులు ,ఆరాధ్యమూర్తిగా భావిస్తున్నారు... అంబేద్కర్ ని కొందరు దేవుడంటే మరికొందరు బహుజనుల అపర మేధావిగా , నేటి బుద్ధుడుగా భావిస్తున్నారు. కేవలం దళితులే కాకుండా బిసిలు , ముస్లింలు , మహిళలు , అగ్రకులాలలో (కొందరు) కూడా అనుకరిస్తున్నారు . ఇవాళ దేశంమొత్తం డా??బీ.ఆర్.అంబేద్కర్ వైపు చూసే పరిస్థితులు నెలకొన్నాయి...బుద్ధుడులా , అంబేద్కర్ కూడా ఈ సమాజాన్ని ప్రభావితం చేసే శక్తిగా మారారు...ఈ నేపద్యంలో అంబేద్కర్ ఐడియాలజీని అడ్డుకోకపోతే తమ రాజకీయ , ఆర్దిక , సామాజిక , సాంస్కృతిక , ఆధ్యాత్మిక మనుగడకే ఆటంకంగా భావించిన మనువాదులు హింసాత్మక చర్యలకు ఒడిగడుతున్నారు...ప్రాచీన కాలంలో బౌద్ధాన్ని ప్రమాదంగా భావించిన బ్రాహ్మణులు ఈదేశం విడచి వెళ్ళేదాకా బౌద్ధంపై తమ దాడులను ఆపలేదు... ఇవాళ అంబేద్కర్ పై మనువాదులు చేస్తున్నది కూడా అదే...అందులో బాగంగానే "గో రక్షణ" పేరిట దళితులపై దాడులు , రాజ్యాంగ సమీక్ష ప్రకటనలు ,ప్రతిభ ఆధారిత రిజర్వేషన్ డిమాండ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని బలహీన పరిచేలా ... న్యాయమూర్తుల తీర్పు అలాగే ఎస్సీ, ఎస్టీఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తించవనే కోర్టు తీర్పులు ఎన్ఏసిల పేరిట ఎస్సీ, ఎస్టీ,బిసి ముస్లిం , పేద అగ్రకుల పురోభివృద్ధిని అడ్డుకోనే చర్యలకు మనువాదులు పూనుకోవడం తెలిసిందే...అంబేద్కర్ కేవలం సిద్దాంతపరంగానే కాదు... రాజ్యాంగ పరంగా , చైతన్యపరంగా , ఓటు బ్యాంక్ గా , అత్యధిక సంఖ్యాబలం వున్న బహుజనుల ఐకాన్ గా , హిందూ ,ప్రత్యామ్నాయ బౌద్ధునిగా బహుముఖ రూపాలలో మనువాదులనుఎదుర్కొంటున్నారు... అందుకే మనువాదులు అంబేద్కర్ పై యుద్ధం ప్రకటించారు... అందుకే అంబేద్కర్ దళితులకు శక్తిగా , మనువాదులకు వైరి గా మారాడు...భవిష్యత్తులో రాజ్యాధికారం కోసం అంబేద్కర్ ఆశయాలతో ఒక గొప్ప ఉద్యమం నడిపించే బాధ్యత బహుజనులదే...మరి మనం ఏమి చెయ్యాలి. ఈ విషయాలన్ని మన యువతకు , మన బహుజన ప్రజలకు చెప్ప వలసిన బాధ్యత మనకు లేదా??అందుకే బాబాసాహెబ్ వారసులుగా, బహుజన జాతిలో పుట్టిన విద్యావంతులు ఈ బాధ్యతను తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**జై భీమ్... జై జై భీమ్**

# ఈసి నోటిఫికేషన్ తరువాతే..

(మొదటి పేజీ తరువాయి)


వ్యతిరేకించే నేతలతో చర్చలు జరిపి వారిని సముదాయించాలని మంత్రి జగదీశ్ రెడ్డిని కేసీఆర్ కోరినట్టు సమాచారం. ఇందుకోసం నియోజకవర్గంలోని టీఆర్ఎస్ నేతలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించాలని.. ఇందులో కేడర్ను కూడా భాగస్వామ్యం చేయాలని కేసీఆర్ టీఆర్ఎస్ నేతలకు సూచించినట్టు టాక్. ఈ క్రమంలోనే టీఆర్ఎస్ నేతలు ఇప్పటికే పలు మండలాల్లో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేశారు.పార్టీ నాయకత్వం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేరును అభ్యర్థిగా ఖరారు చేసిందని.. ఈ విషయంలో ఎవరూ ఎలాంటి అభ్యంతరాలు పెట్టాల్సిన అవసరం లేదని.. ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తనకు చెప్పవచ్చని జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి వారికి నచ్చజెబుతున్నారు. కేవలం నాయకులతోనే కాకుండా కార్యకర్తలతోనే జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు చర్చిస్తున్నారు. కచ్చితంగా మునుగోడులో టీఆర్ఎస్ జెండా ఎగరాలని.. అందుకోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. ఇదిలా ఉంటే మునుగోడులో ఉప ఎన్నిక షెడ్యూల్ వెలువడిన తరువాత పర్యటించాలని.. చండూరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ నాయకత్వం డిసైడయ్యింది. ఈ సభలో అభ్యర్థి పేరును ప్రకటించేలా గులాబీ బాస్ కేసీఆర్ ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. మొత్తానికి ఉప ఎన్నిక అభ్యర్థుల ఎంపిక విషయంలో మిగతా పార్టీల కంటే ఎప్పుడూ ముందుండే కేసీఆర్.. మునుగోడు విషయంలో మాత్రం గతానికి భిన్నంగా వ్యవహరించడం రాజకీయవర్గాల్లో ఆసక్తిరేపుతోంది.

## గురుకుల, కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి:టియస్ యుటియఫ్



బోనకల్ సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: గురుకుల, కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గా భవాని డిమాండ్ చేశారు. మంగళవారం గురుకులాలు కేజీబీవీ పాఠశాలల్లో జరిగిన సంఘ సభ్యత్వ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గురుకుల , కేజీబీవి ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని, సిపియస్ విధానాన్ని రద్దు చేయాలని,విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, 2019లో నియామకమైన గురుకుల ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయాలని వేతన వ్యత్యాసం లో వస్తున్న తేడాలను సరిచేయాలని, గెస్ట్, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలని అన్నారు. బీసీ వెల్ఫేర్ కేజీబీవీ పాఠశాలల టైం టేబుల్ ను మార్పు చేయాలని అన్నారు. గురుకుల, కేజీబీవీ పాఠశాలల్లో వైద్య సిబ్బందిని ప్రత్యేకంగా నియమించాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, బీసీ గురుకులాల రాష్ట్ర కో కన్వీనర్ లెవీన్, జిల్లా కన్వీనర్ అన్నం నాయుడు, టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు కంభం రమేష్, ఎం సి ఆర్ చంద్ర ప్రసాద్, సదా బాబు పసుపులేటి నరసింహారావు, పి గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎంపీడీఓ బోడేపుడి వేణు మాధవ్



బోనకల్, సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ బోడెపుడి వేణుమాధవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం, రాపల్లి, చిరునోముల గ్రామాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఆయా గ్రామాల్లో పలు వీధులను పరిశీలించి వర్షాలతో సీజనల్ వ్యాధులు వస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరుచూ డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. ఇంటితో పాటు పరిసరాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమలను నివారించి వ్యాధులను అరికట్టవచ్చన్నారు. చిరునోముల గ్రామంలో నర్సరీని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఈనాడు' గురివింద గింజ నీతి!

(మొదటి పేజీ తరువాయి)

అదేంటోగానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన రామోజీరావు కేసుకు సంబంధించి ఈనాడు పత్రిక నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం గమనార్హం. ఇదే ఈనాడు పత్రికలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణకు ఆంధ్రప్రదేశ్‌లో అడ్డంకులు సృష్టిస్తున్నందున దాన్ని హైదరాబాద్‌కు బదిలీ చేయాలని కోరుతూ ఆయన కుమార్తె సునీత వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగిన వార్తను క్యారీ చేసింది. ఇలా తెలుగు సమాజానికి సంబంధం లేని వ్యక్తులు, వ్యవస్థలపై సుప్రీంకోర్టులో ఏం జరిగిందో కూడా ఈనాడు రాసుకొచ్చింది. నీతులు ఎదుటి వాళ్లకు చెప్పడానికే తప్ప, తమకు కాదని ఈనాడు మీడియా తన చేష్టలతో నిరూపించుకుంది. ఈనాడు గురివింద గింజ నీతిని పాఠక లోకం గమనిస్తోంది.

## పెద్ద మోసం

(మొదటి పేజీ తరువాయి)

మహిళ ఎమ్మార్వోపై పెట్రోల్ పోసి తగలబెట్టిన నీచ చరిత్రకు కారకుడు కేసీఆర్ అని మండిపడ్డారు.రంగారెడ్డి జిల్లా గండిపేటలో వేల కోట్లు విలువ చేసే వెయ్యి ఎకరాల భూమిని ప్రగతిభవన్ తో సంబంధం ఉన్నవాళ్లు కబ్జా చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. భూముల వివరాలను భద్రపరిచే బాధ్యతలను అన్ని రాష్ట్రాలు ఎన్ఐసీకి అప్పగిస్తే.. కేసీఆర్ మాత్రం రాష్ట్రానికి సంబంధించిన భూరికార్డులను ఫిలిప్పిన్స్ కంపెనీ చేతిలో పెట్టారని అన్నారు. భూముల వివరాలపై సీఎం కేసీఆర్ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళలకు దసరా కానుకగా బతుకమ్మ చీర




ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి.:తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్టు బతుకమ్మ చీరలు, కళాశాల విద్యార్థినిలకు ఎన్టీఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నందుకు ఇలా మరెన్నో మహిళా మణులకు సి టీం ఏర్పాటు వంటి అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కి మహిళలు రుణపడి ఉంటారు అని యాచారం జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య పేర్కొన్నారు.

## కబ్జా ప్రభుత్వ భూమిని కాపాడి పంచానామ చేసిన అర్ ఐ గంగరాజు



జన్నారం, సెప్టెంబర్ 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పోన్కల్ గ్రామంలోని పొనకల్ శివారులో గల మెన్ రోడ్డు పక్కన గ్రామ మద్యన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని దానిని కాపాడి పంచానామ చేసిన మండల అర్ ఐ గంగరాజు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల తాహసిల్థార్ అదేశా మెరకు పోనకల్ శివారులో గల సర్వే నెంబర్ 5 లో ఉన్న ప్రభుత్వ భూమిలో అదే గ్రామానికి చెందిన సాంబారి అంజయ్య తన అనుచరులలో వచ్చి హద్దు రాళ్లు ఏర్పాటు చేసి కబ్జా చేసుకున్నాడు. గ్రామ కమిటీ ఆద్వర్యంలో మండల అధికారులు స్పందించి సర్వేనెంబర్ 5 లో గల ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ విషయం స్థానిక తహసీల్దార్ కిషన్ దృష్టికి తీసుకెళ్లడంతో తహశీల్దార్ ఆదేశాల మేరకు ఆర్.ఐ గంగరాజు కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను తొలగించడం జరిగిందని, అమె సూచించారు. ఈ కార్యాక్రమంలో సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమాచారి, మర్రిపల్లి అంజయ్య, ఎండి రహీం, వీరాచారీ, మర్రిపల్లి శేఖర్, నర్సయ్య, సురేష్, సాయి, పవన్, రవి, శ్రీను, ఎల్లయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల కోసం ఉద్యమించాలి



ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 20 (ప్రజాపాలన, ప్రతినిది) : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్, సంపత్ కుమార్, రాష్ట్ర సభ్యులు సదానందం బెంబ్రే లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ద్వితీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకువచ్చి అనేక పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 28న జిల్లా జాతీయ మహాసభ జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలోని ఎస్ ఎం గార్డెన్ లో జరుగుతుందని అన్నారు. ఈ సభలకు ఐజేయూ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహత్ అలీ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు ఈ మహాసభలకు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రకాష్ గౌడ్, అడప సతీష్, కృష్ణంరాజు, ఎస్ వేణుగోపాల్, మేకల శ్రీనివాస్, సురేష్ చారి, అన్నన్, వారణాసి శ్రీనివాస్, నితీష్,రాధాకృష్ణ, మిలిన్, రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ మైనార్టీలను పట్టించుకోవడం లేదు: ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఇమ్రోజ్




బెల్లంపల్లి సెప్టెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హెూలీ కేరి ముస్లిం మైనార్టీల సమస్యలపై పట్టించుకోవడంలేదని బెల్లంపల్లి పట్టణ ఎంఐఎం అధ్యక్షుడు ఇమ్రోజ్ ఆరోపించారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని బాబు క్యాంపు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాపూర్ లో మసీదు నిర్మాణం కోసం ఎంఐఎం ఎమ్మెల్యే కౌసర్ మైనొద్దిన్ 14 లక్షల 9 వేల రూపాయలు మంజూరు చేయగా మజీద్ నిర్మాణం కోసం ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా జిల్లా కలెక్టర్ పట్టించుకోవడంలేదని అన్నారు. జిల్లా కలెక్టర్ మైనార్టీలపై చిన్న చూపు చూస్తుందని ఆయన అన్నారు. అలాగే బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మైనారిటీ కమ్యూనిటీ హాల్ కోసం 79 లక్షలు సాంక్షన్ చేసిన అది పూర్తిచేసే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో బెల్లంపల్లిలో గాని మంచిర్యాలలో గాని మున్సిపాలిటీకి మైనార్టీ చైర్మన్గా అవకాశం కల్పించాలని లేనిచో దానికి జరగబోయే పరిణామాలకు జిల్లా కలెక్టరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మంచిర్యాల కలెక్టర్ కాంప్లెక్స్ లో మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకమైన గదిని ఏర్పాటు చేయాలని ఎక్కడో మారుమూలన ఏర్పాటు చేయడం సరైంది కాదని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరిక



చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామంలో కేంద్ర రాష్ట్ర మొండి వైఖరిని నిరసిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్ని 8 సంవత్సరాలు నుండి ప్రజలకు చేసింది ఏమీ లేదని అలాగే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ కష్టపడి గెలిపిస్తే ఒక్కనాడు కూడా కైతపురం గ్రామాన్ని సందర్శించలేదని ఆయన కైతపురం గ్రామానికి చేసింది ఏం లేదని ఆయన పార్టీ నుండి వెళ్లినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం లేదని కార్యకర్తలు అందరూ అలాగే ఉన్నారని గ్రామ శాఖ అధ్యక్షుడు తగరం నాగరాజు మాట్లాడారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అని అన్నారు ఆ గ్రామంలోని వివిధ పార్టీల నుండి పెద్దలు ముఖ్యంగా యువకులు మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో సుమారు 20 మంది యువకులు పార్టీలో చేరారు చేరిన వారిలో గోపానబోయిన మధు గోపనబోయిన రవి గోపి అనిల్ ముద్దం తరుణ్ జి శ్రీనివాస్ గోపనబోయిన మహేష్ తగరం చింటూ తగరం జంగయ్య వెంకటేష్ పిల్లి దినేష్ గోపనబోయిన కృష్ణయ్య గోపి శ్రీలత పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తగరం నాగరాజు మాజీ సర్పంచ్ గోపి సుధాకర్ గోపి మహేష్ పిల్లి శీను గోపబోయిన రాములు యాదయ్య చింటూ శ్రీశైలం పిల్లి శీను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి అడుగడుగున బ్రహ్మరథం

### రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్



వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజా పాలన : బిజెపికి అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర బిజెపి నాయకులు మాజీ మంత్రి ఏ చంద్రశేఖర్ కొనియాడారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని జిల్లా అధ్యక్షుడు సదాన్ రెడ్డి పట్టణ బిజెపి అధ్యక్షుడు తూర్పు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ప్రజాగోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని వివిధ కాలనీల లో మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ పాదయాత్ర నిర్వహించారు. వివిధ కాలనీలో ప్రజలతో వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టినట్టు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే సంతోషంగా ఉందని వారన్నారు. రాబోవు రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్య ,ఉచిత వైద్యం అందిస్తామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని రైతులకు రుణమాఫీ చేయకుండా రైతుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని నమ్మబలికి సీఎం కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. నిరుద్యోగుల ఓట్లతో గద్దినేక్కిన తర్వాత నిరుద్యోగులను నట్టేట ముంచారని అన్నారు. రాష్ట్రంలో 23 వేల మంది వీఆర్ఏలు గత 58 రోజులుగా సమ్మె చేస్తున్న వారిని పట్టించుకునే సోయి రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేదని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని వికారాబాద్ పట్టణంలో సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు ఆయన మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కెసిఆర్ ఒక్కడే 2001 లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించి ప్రజల గుండెల్లో పార్టీని నిలిపారు




చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు పార్టీ సభ్యులంతా కలుసుకోవాలనే ఉద్దేశం తో ఈ ఆత్మీయ సమ్మేళనం వన భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కులాలకు ,మతాలకు అతీతంగా తెరాసా పార్టీ లో ఒక కుటుంబంల మనమందరం కలవాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని తాళ్ల సింగారం చౌరస్తా వద్ద 15వేల మందితో చౌటుప్పల్ మండల మరియు మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం తో పాటు వన భోజనాలను ఏర్పాటు చేశారు. అనంతరం మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఎన్నో కొత్త పార్టీ లు వచ్చాయి , పోయాయి,కానీ తెరాసా పార్టీ మాత్రం ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పై చాలా వివక్ష చూపారని,నిధులు సరిగ ఇచ్చేవారు కాదని కెసిఆర్ ఒక్కడే 2001 లో తెరాసా పార్టీ నీ స్థాపించి ఇప్పుడు ప్రజల గుండెల్లో పార్టీని నిలిపారన్నారు. ఎవరు ఊహించని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి లో దేశం లోనే మొదటి స్థానం లో తెలంగాణను కెసిఆర్ నిలిపారన్నారు. దళితులు కూడా అందరి తో సమానం గా వుండాలనే కోరిక తో దళిత బందు అందించారని. కొత్తగా గిరిజనుల కోసం గిరిజన బందు పథకం కూడా రూపుదిద్దకుంటుందన్నారు. దరిద్ర రేఖ కు దిగువున వున్న అన్ని వర్గాల కు కూడా దళిత బందు లాగానే రాష్ట్రంలో అందిచే ప్రయత్నం కెసిఆర్ చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, శానంపూడి సైదిరెడ్డి, దూదిమెట్ల భాస్కరరావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కప్పల శీను, సింగల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, సుల్తాన్ రాజ్, అంతటి విజయలక్ష్మి బాలరాజ్ గౌడ్, తాడూరి శిరీష పరమేష్, బత్తుల రాజ్యలక్ష్మి స్వామి గౌడ్, బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్, యువజన నాయకుడు తూర్పునూరి నరసింహ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా నీలి జెండా ఎగురుతుంది




చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): దేశంలో మత విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపి ని అవినీతి టిఆర్ఎస్ ను అంతం చేయడం కోసం మునుగోడు నియోజకవర్గంలో బహుజన రాజ్య అధికార యాత్రను ప్రారంభిస్తున్నామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామ శివారులో ఉన్న ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఎస్పీ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు డప్పుల వాయిద్యాలతో బతుకమ్మ కోలాట పాటలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ. 75 సంవత్సరాలుగా ఈ ఆధిపత్య వర్గాల చేతుల్లో మునుగోడు నలిగిపోయి ఉన్నదని ఏ దొరలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారో. అదే దొరలు టిఆర్ఎస్ లో, కాంగ్రెస్ లో, బిజెపిలో, ఉన్నారని వాళ్లే మళ్లీ ఈ మునుగోడు గడ్డను ఏలడానికి కుట్ర పన్నుతున్నారని అన్నారు. మునుగోడుపై ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర కోఆర్డినేటర్ మంద ప్రభాకర్, చంద్రశేఖర్ ఆజాద్, బి ఎస్ పి పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల పాండు, నల్గొండ జిల్లా అధ్యక్షులు బొడ్డు కిరణ్, ఉపాధ్యక్షులు ప్రసాద్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు పల్లె లింగస్వామి, మహిళా కన్వీనర్లు మేడి ప్రియదర్శిని, నర్ర నిర్మల, కవిత, గాదే సంతోష, మామిడి కల్పన, కత్తుల పరమేష్, బలికే నరసింహ, గడ్డమీది బాబు, కత్తుల పద్మ, గాదె సంతోష, తదితరులు పాల్గొన్నారు

## గిరిజన రిజర్వేషన్ జివో ప్రకటించడం హర్షనీయం: గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ పంతు




బోనకల్, సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: బంజారభవన్ ప్రారంబోత్సవ కార్యక్రమంలో సీఎం కెసిఅర్ గిరిజనులకు 10% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జివో జారీ చేస్తామని ప్రకటించడం హర్షణీయం అన్ని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు.పంతులు అన్నారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. అధేవిధంగా కేంద్ర ప్రభుత్వం జీవో కు చట్టబద్ధత కల్పించాలని రాజ్యాంగ లోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయివేటు రంగంలో సైతం రిజర్వేషన్ కల్పించాలని, న్యాయపరమైన అడ్డంకులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. గిరిజన బంధు అమలు చేయాలని కోరారు. మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ కు సిపిఎం మద్దతు ప్రకటించేటప్పుధు ముఖ్యమంత్రి తో చర్చించిన డిమాండ్ లో 10% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జివో జారీ చేయాలని డిమాండ్ పెట్టిన సిపిఎం రాష్ట్ర కమిటీ కి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని. వీరబధ్రంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు భూక్యా శీను, మండల కార్యదర్శి అజ్మీరా గోపి, వార్డు నెంబర్ లావూరి వెంకటేశ్వర్లు, భానోత్ నాగేశ్వరరావు, సైదులు, నరేష్ , సింగ్యా, స్వామి, బానోతు గోపి, మాన్యా నాయక్ , సేవ్య ,మహిళా నాయకురాలు గూగులోత్ శారద, గుగులోతు హాసిలి, బుజ్జి, గిరిజన సంఘం మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి భవన్. ముందు చాహెు రేహెు అంటున్న కాంట్రాక్టరు



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తాత్కాలిక తహశీల్దార్ భవనం నిర్మాణం చేసిన కాంట్రాక్టరు గండికోట దానయ్య చావే శరణ్యం అని అంటున్నాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఉన్న తహశీల్దార్ భవనం కూల్చి అక్కడ కొత్త భవనం నిర్మాణం ఏర్పాటు చేయాలన్నా ఉద్దేశ్యంతో స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పక్కనే ఉన్న వసతి గృహం (గెస్ట్ హౌస్) భవనం నిర్మాణం పనులు చేయమని ఆదేశించరాని అన్నారు పోసిడింగ్ లేకుండా ఎలా పనులు చేయించారని తెలిపారు మంత్రి కేటీఆర్ తో ప్రారంభం ఉందని పనులు ముమ్మరంగా చేయించారని తెలిపారు ఆ భవనాన్ని తాత్కాలిక తహశీల్దార్ కార్యాలయంగా ఉపయోగిస్తున్నారని యాభై లక్షలతో భవనం నిర్మాణం చేస్తే నిర్మాణం పూర్తి చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నిధులు మంజూరు చేయాలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు అప్పులు తెచ్చి భవనం నిర్మాణం చేస్తే నిధులు మంజూరు కాకా తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టకుండా అప్పు ఇచ్చిన వలకు భయపడి నా కుటుంబనికి దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడిందాని తెలిపారు ఇప్పటికే ఒక్కసారి ఆత్మహత్య ప్రయత్నం కూడా చేశానని నా కుటుంబం ఉండటం బ్రతికనని అన్నారు. ఎమ్మెల్యే పనులు చేపించి నిధులు ఇవ్వకుండా ఒక కుంటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. అధికారులను కలిసిన ఉపయోగం లేకుండా పోయిందాని తెలిపారు నిధులు మంజూరు చేసి కపడగలరాని ఎమ్మెల్యేను కోరారు.

## శాలివాహన పవర్ ప్లాంట్ ను కొనసాగించాలి



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 20, ప్రజాపాలన : శాలివాహన పవర్ ప్లాంట్ ను కొనసాగించలనీ శాలివాహన పరిరక్షణ సమితి ఆధ్వంలో మంగళవారం రోజున మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ శాలివాహన బయోమాస్ పవర్ ప్లాంట్ గ్రీన్ ఎనర్జీ కంపనీ, మంచిర్యాల పవర్ పర్చేస్ అగ్రిమెంట్ 2022 డిసెంబర్ 7 వ తేదీన ముగుస్తున్నందున ఈయొక్క పి.పి.ఏ ను మరో పది సంవత్సరాల పాటు పొడిగించే విధంగా తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి, కంపెనీపై ఆధారపడ్డా మూడు వందలకు పైబడిన కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమేష్ రావు,ఎడ్ల శ్రీనివాస్, చెట్టి శ్రీనివాస్, కుంటాల శంకర్,నిమ్మరాజుల సత్యనారాయణ, కాయితి శ్రీనివాస్,కనుకుంట్ల సుదీర్, కార్మికులు పాల్గొన్నారు.


**మాస్టర్ కీ TV**

**అసెంబ్లీ నియోజకవర్గాల**

తెలంగాణ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా "పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | N.KOTESHWARA RAO | 9440053858 | MALKAJGIRI ASSEMBLY CONSTITUENCY |
| 2 | G.KENNY BOB | 9490804553 | GOSHAMAHAL ASSEMBLY CONSTITUENCY |
| 3 | B PRABHAKAR | 9347970131 | CHEVELLA ASSEMBLY CONSTITUENCY |
| 4 | AREPALLY RAJENDER | 9440918371 | MANUKONDA ASSEMBLY CONSTITUENCY |
| 5 | N.SATYANARAYANA | 9440956600 | MEDCHAL ASSEMBLY CONSTITUENCY |
| 6 | M.PADMA SARMA | 9440000229 | UPPAL ASSEMBLY CONSTITUENCY |
| 7 | PROF.R.SHYAM SUNDER | 9949979835 | NALAGONDA ASSEMBLY CONSTITUENCY |
| 8 | G.RAMESH | 8332974330 | KOTHAGUDAM ASSEMBLY CONSTITUENCY |
| 9 | KUSUMA BHOGARAJU | 9347350692 | SERLINGAMPALLI ASSEMBLY CONSTITUENCY |
| 10 | G.KENNY BOB | 9490804553 | KARAWAAN ASSEMBLY CONSTITUENCY |

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 21, సెప్టెంబరు 2022

## కాళేశ్వరం గుదిబండను దించాల్సింది కేంద్రమే!

నిన్నటి వరకు ప్రపంచ ఇంజనీరింగ్ అద్భుతంగా ప్రశంసలు పొందిన 'కాళేశ్వరం లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు' (కేఎల్ఐపీ) ఇప్పుడు దేశంలోనే అత్యంత చెత్త ఇరిగేషన్ ప్రాజెక్టుగా మారిపోయింది. ఇద్దరు కేంద్ర మంత్రులు ఇటీవల చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. కాళేశ్వరం ప్రాజెక్టు పంపుల నిర్వహణ వ్యయం గుదిబండగా మారనుందని సెప్టెంబర్ 2న కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. నిర్వహణ వ్యయం ఏటేటా పెరుగుతూ ఆర్థికంగా మోయలేని స్థాయికి చేరుతుందనేది ఆమె ఉద్దేశం. 8.25శాతం నుంచి 10.9శాతం భారీ వడ్డీ రేట్లతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం గడ్డుకాలాన్ని చవిచూడనుందని ఆమె హెచ్చరించారు. కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గత నెల రెండో వారంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ధ్వజమెత్తారు. అసలు ఈ ప్రాజెక్ట్‌కు చట్టబద్ధ అనుమతుల్లేవని, డిజైన్లలో సాంకేతిక లోపాలు ఉండడం వల్లే మూడు బ్యారేజీలకి సంబంధించిన పంపుహౌజ్‌లు నీటమునిగాయని ఆయన అన్నారు. ఇంతకూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందించడంలో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర ఏమీ లేదా? లేదన్న భావన కలిగించడానికే కేంద్ర మంత్రులు ఆ ప్రకటనలు చేసినట్టు అర్థమవుతోంది. నిజమేమిటి? ఆ ఇద్దరు కేంద్ర మంత్రులకు ఎలాంటి సంబంధమే లేదా? సత్యాసత్యాలను తరచి చూద్దాం.కాళేశ్వరం ప్రాజెక్టు సీఎం కేసీఆర్ మానసపుత్రిక. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ముందే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత%-- %చేవెళ్ల పేరుతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించింది. తదనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టులోని కొన్ని భాగాలకు పునః రూపకల్పన జరిపి అంచనా వ్యయాన్ని భారీగా పెంచారు. అంతేకాకుండా కాళేశ్వరం ప్రాజెక్టుగా పేరు మార్చారు. అసాధారణ నిర్మాణ వేగం, భారీ వ్యయం కారణంగా ఈ ప్రాజెక్టు పట్ల దేశంలో హర్షామోదాలు వ్యక్తమయ్యాయి. ఈ ప్రాజెక్టుపై డిస్కవరీ ఛానల్ రూపొందించిన డాక్యుమెంటరీతో సహా జరిగిన ప్రచారం మీడియాలో సంచలనం సృష్టించింది. వాస్తవానికి డిస్కవరీ ఛానల్ కార్యక్రమం ఒక వాణిజ్య ప్రకటనను తలపించింది!ప్రాజెక్టు ప్రతిపాదనలపై మదింపు జరిపి వాటికి సాంకేతిక అనుమతులివ్వడం కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన 'కేంద్ర జల సంఘం' (సీడబ్ల్యూసీ) బాధ్యత. సీడబ్ల్యూసీ అత్యున్నత స్థాయి అధికారుల బృందం 2018 జనవరిలో క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించింది. ప్రాజెక్టు అప్రైజల్ ఆర్గనైజేషన్(పీఏఓ) చీఫ్ ఇంజనీర్ సీకేఎల్ దాస్, పీఏఓ డైరెక్టర్(సౌత్) ముఖర్జీ, సీడబ్ల్యూసీ డైరెక్టర్ (హైడ్రాలజీ) నిత్యానంద్ రాయ్, డైరెక్టర్(కాస్ట్ అప్రైజల్) రాజీవ్ కుమార్ ఈ బృందంలో ఉన్నారు. 'కాళేశ్వరం ఇంజనీరింగ్ అద్భుతం. వినూత్నమైనది. దేశంలో గాని బయట గాని ఇలాంటి ప్రాజెక్టును మేము చూడలేదు' అని సందర్శన అనంతరం సీకేఎల్ దాస్ మహోత్సాహంతో ప్రకటించారు. 'రాష్ట్రంలో ఇతర ప్రాజెక్టులకూ ప్రయోజనం కలిగించే సమీకృత ప్రాజెక్టు కాళేశ్వరం. చాలా ప్లస్ పాయింట్లను ఈ ప్రాజెక్టు కలిగి ఉంది' అని ఆయన పేర్కొన్నారు. తొమ్మిది అనుమతులను ఫాస్ట్‌ట్రాక్‌లో జారీ చేసిన సీడబ్ల్యూసీకి ప్రాజెక్టుపై సంపూర్ణ అవగాహన ఉంది. ఆ అనుమతులే లేకుంటే ప్రాజెక్టు నిర్మాణం సాధ్యమయ్యేది కాదు.నాబర్డ్ చీఫ్ చింతాల గోవిందరాజులు 2021 డిసెంబర్‌లో ప్రాజెక్టును సందర్శించి రైతాంగానికి లబ్ధి కలిగించనున్న ఇంత అద్భుతమైన ప్రాజెక్టును నిర్మిస్తునందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రశంసించినట్టు వార్తలొచ్చాయి. అంతకు ముందే, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆంధ్రబ్యాంకులు 2017లోనే ప్రాజెక్టుకు రుణాలు మంజూరు చేశాయి. 2019 జూన్ 21న జరిగిన ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో నాటి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు. 'అద్భుతం.. ఊహకు అందనిది' అని 2018లో పలు దఫాలుగా ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా నరసింహన్ బహిరంగంగా కొనియాడారు. కాబట్టి ఆర్థిక సంస్థలతోపాటు, అనేకమంది రాజకీయనాయకులు, కేంద్ర ప్రభుత్వం నియమించిన గవర్నర్ ఈ ప్రాజెక్టును ప్రశంసించినట్టు స్పష్టమవుతోంది.సమాచార హక్కు చట్టం కింద కరీం అనే వ్యక్తి సేకరించిన సమాచారం ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టుకు 6 బ్యాంకులు/ఆర్థిక సంస్థలు 15 భారీ రుణాలు అందించాయి. వీటి మొత్తం రూ. 97,449 కోట్లు. రుణాలు ఇచ్చిన బ్యాంకులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా. కేంద్ర ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, నాబార్డు, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్. అంటే కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలే 90శాతం రుణాలను అందించినట్టు విశదమవుతోంది. ఈ బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు తిరిగి చెల్లింపుల మొత్తం అసలు, వడ్డీతో కలిపి రూ. 1,69,022.52 కోట్లు.గోదావరి నది నుంచి రోజుకు 2 టీఎంసీల చొప్పున ఏటా మొత్తం 200 టీఎంసీలను తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కాళేశ్వరం ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఇందులో 144 టీఎంసీలు సాగునీటికి, 10 టీఎంసీలు గ్రామీణ తాగునీటి సరఫరాకి, 30 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి, 16 టీఎంసీలను పారిశ్రామిక అవసరాలకు వాడనున్నట్టు డీపీఆర్‌లో పేర్కొంది. ఈ మేరకు నీటిని ఎత్తిపోయడానికి ఏటా 13,558 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం కానుంది. ప్రస్తుత విద్యుత్ టారిఫ్‌ను పరిగణలోకి తీసుకుంటే విద్యుత్ బిల్లులు కనీసం రూ. 10వేల కోట్లు కానున్నాయి.'కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్' (కేఐపీసీ) రుణాల తిరిగి చెల్లింపులతో పాటు వ్యవస్థ నిర్వహణకు ఏటా రూ. 25,000 కోట్ల ఖర్చు కానుంది. కేఐపీసీకి ఆదాయ అర్జన లేనందున రాష్ట్ర ప్రభుత్వమే తన బడ్జెట్ నుంచి రూ. 25వేల కోట్లను ఏటా కేటాయించాల్సి ఉంటుంది. ప్రభుత్వ వాటా, ఇతర వ్యయాలను కలుపుకుంటే వాస్తవ వ్యయం రూ. 25వేల కోట్లకు పైనే ఉండనుంది. తెలంగాణ రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలపై ఇది రానున్న రెండు దశాబ్దాల పాటు తీవ్ర దుష్పరిణామాలు చూపనున్నది. కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఒక ప్రైవేటు కంపెనీగా పరిగణిస్తే దీనిని తక్షణమే దివాళా తీసిన కంపెనీగా ప్రకటించాల్సి ఉంటుంది!కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను ప్రస్తుత సమస్యల నుంచి గట్టెక్కించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏం చేయగలదు? ఏం చేయాలి? ఆర్థికంగా ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల (ఫైనాన్షియల్ వయబిలిటీ)పై సమగ్ర సమీక్ష కోసం ఆర్బీఐ ద్వారా ఒక కమిటీ ఏర్పాటు చేయాలి. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలను తిరిగి చెల్లించదని తేలితే అది దివాళా తీసినట్టు ప్రకటించాలి. ప్రైవేటు కంపెనీల తరహాలోనే కాళేశ్వరం కార్పొరేషన్ విషయంలో సైతం వ్యాపార దివాళా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలిబీ ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతుల జారీకి అవలంభించిన ప్రక్రియను సమీక్షించి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో అనుమతుల జారీకి ముందు మెరుగైన రీతిలో మదింపు జరిపేలా మార్గదర్శకాలను సవరించాలిబీ సాంకేతిక లోపాలు ఉన్నట్టు కేంద్ర మంత్రి పేర్కొన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలపై భవిష్యత్తు విపత్తులను నివారించడానికి కాళేశ్వరం ప్రాజెక్టు సాంకేతిక అంశాలపై స్వతంత్ర సమీక్ష జరిపించాలి.

## సబ్సిడీలు, స్కీములు, బటన్లు.. అన్నీ అప్పులే!




ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ నెల ఆర్థిక వివరాలను బహిర్గతం చేసింది. త్రైమాసిక ఆర్థికాన్ని చూస్తే, రాష్ట్రం సంపాదించే ఆదాయం జీతాలు, వడ్డీలు, పింఛన్లకు కూడా సరిపోవట్లేదు. మూడు నెలల్లో రాష్ట్ర స్వంత ఆదాయం రూ. 24,403కోట్లు. దీనిలో నుంచి బ్యాంకులకు కట్టాల్సిన లిక్కర్ నెలవారీ అప్పు పద్దు రూ. 3,625 కోట్లు తీసేస్తే, రూ. 20,778 కోట్లు ం కేంద్ర కార్యక్రమాల గ్రాంటు రూ. 10,004 కోట్లు. ఖర్చు రూ. 62,992 కోట్లు. మరి ఆదాయం కన్నా ఎక్కువ ఉన్న ఖర్చు భర్తీ ఎలా? రూ. 32,210 కోట్లు నికర అప్పు. అంతే.మూడు నెలల స్వంత ఆదాయం రూ. 20,778 కోట్లు కాగా, జీతాలు రూ. 12,733 కోట్లు, అప్పులకు వడ్డీ చెల్లింపు రూ. 5,385 కోట్లు, పింఛన్లు రూ. 4,710 కోట్లు ౼ నికరంగా రూ. 22,828 కోట్లు ఖర్చు. అంటే రాష్ట్రం తాను సంపాదించే ఆదాయంతో ఉద్యోగుల జీతాలు, పింఛన్లు, వడ్డీలు కూడా కట్టలేక, దానికోసమే ఇంకొక రెండువేల కోట్లు అప్పు చేస్తోంది. దీనికి అదనం మూడు నెలల్లో రాష్ట్రం చేసే రోజు వారీ ఖర్చు, అంటే రెవెన్యూ ఖర్చులయిన విద్యుత్, రవాణా, బియ్యం, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనం, పోలీసు, ఇంధనం, ప్రభుత్వ నిర్వహణ ఖర్చులు తదితరాలు కలిపి రూ. 27,813 కోట్లు. ఇది కాకుండా రాష్ట్రం ఎంతో ఆర్భాటంతో ప్రతి నెలా ఎదో ఒక స్కీం కింద బటన్ నొక్కి అకౌంట్లలో వేసే డబ్బులు, మూడు నెలల్లో రూ. 10,200 కోట్లు.స్వంత ఆదాయం ఇరవై వేల కోట్లతో అరవై వేల ఖర్చును రాష్ట్రం ఎలా పెట్టింది? సింపుల్‌గా చెప్తే అప్పులు చేసి ఇస్తోంది. అప్పులు చేయడానికి కేంద్రమే అనుమతిస్తోంది. కానీ ఎంత? ఈసారి రాష్ట్రానికి తొమ్మిది నెలలకు రూ. 43,803 కోట్ల రుణాన్ని బహిరంగ మార్కెట్ నుంచి తీసుకోవడానికి అనుమతించింది. నెలకు రూ. 4,867 కోట్లు. మూడు నెలలకి రూ. 14,601 కోట్లు తీసుకోవచ్చు. మరి తీసుకుంది ఎంత? రూ. 32,210 కోట్లు అంటే మూడు నెలలకి సరాసరి నెలకు రూ. 10,700 కోట్ల పైచిలుకు అప్పు. అప్పులు చేస్తే దానికి వడ్డీ కట్టాలి కదా. అందుకే రాష్ట్రం తన స్వంత సంపాదనలో 26% వడ్డీ కింద నెలకు కడుతోంది. అప్పులు పెరిగేకొద్దీ కట్టే వడ్డీ పెరుగుతుంది. మిగిలిన డబ్బు జీతాలకి, ఫించన్లకి కూడా చాలకుండా ప్రతి నెలా అప్పు చేస్తున్నాం.మరి రాష్ట్రం ఏ ధైర్యంతో అన్ని స్కీంలను నడుపుతోంది? రిజర్వ్ బ్యాంకు నివేదిక ప్రకారం 2022-23 బడ్జెట్ రీత్యా రాష్ట్రం ప్రభుత్వం ఇవ్వబోతున్న స్కీంల మొత్తం ఖర్చు రూ. 27,541 కోట్లు. దీనికి పింఛన్ ఖర్చు అదనం. అంటే అప్పులు తెచ్చేద్దాంలే అనే ధైర్యం ఒక్కటే, రాష్ట్రాన్ని నడిపిస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రిజర్వ్ బ్యాంక్ బులెటిన్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ తాను ప్రకటించిన స్కీంలన్నీ బటన్ నొక్కాలంటే ఈ మూడు నెలల ఆదాయం ప్రామాణికంగా చూస్తే సంవత్సర మొత్తానికి లక్షా ఇరవై వేల కోట్లు అప్పులు చెయ్యాలి. ఈ స్కీముల మొత్తం విలువ ఆర్బీఐ ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వంత ఆదాయంలో ముప్పై శాతానికి పైగా ఉంది. మన రాష్ట్రం కంటే ఎక్కువ సబ్సిడీలు, స్కీంలు బటన్ నొక్కడం మీద ఖర్చు పెట్టేది, 45 శాతంతో పంజాబ్ మాత్రమే.ఏదైనా అంటే పేదవారికి ఏమీ ఇవ్వకూడదా అనే ప్రశ్న లేవనెత్తుతారు. ఎంత ఉచితం, ఏది సంక్షేమం అనేది నిర్వచించకపోతే, అది శ్రీలంక సంక్షోభం మాదిరి అవుతుంది. ఆ మాట అంటే ప్రభుత్వాలకి కోపమొస్తుంది. కానీ నెలసరి ఆదాయంలో తప్పనిసరిగా ఇచ్చి తీరాలి అనే ఖర్చులని కూడా మనం సంపాదించుకోలేని క్రమంలో, మనం నెలకు పదివేల కోట్ల పైచిలుకు అప్పులు చేసి స్కీంలను నడిపితే, ప్రభుత్వాలు నిలబడతాయా అనే ప్రశ్న రాష్ట్ర ప్రజలు తమకు తాము వేసుకోవాలి. పాలించమని ప్రజలు అధికారం ఇచ్చారు కాబట్టి ఈ అయిదేళ్ల పాటు నాకిష్టం వచ్చినంత అప్పులు చేసి దానాలు చేసేస్తాను అంటే, రాష్ట్ర మనుగడ ఈ అయిదు సంవత్సరాలతో ఆగిపోదు కదా. ఒకప్పుడు దేశంలోనే అగ్రశ్రేణి రాష్ట్రంగా వున్న మనం ఈ రోజు రిజర్వ్ బ్యాంకు నివేదికలో శ్రీలంకతో పోల్చబడుతున్నామంటే మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. పేదలకి ఖచ్చితంగా సంక్షేమం అందాలి. ఏ సందేహమూ లేదు. నిజానికి పింఛన్లని ఉచితం కింద చూడటం మనం ఆపేశాం. అందుకే మూడు నెలలకి రూ. 4,710 కోట్లు ఇవ్వాల్సి వచ్చినా, ఆ పద్దుని 'తప్పనిసరి' ఖర్చులోనే కలుపుతున్నాం గానీ, ఉచితమనో, సంక్షేమమనో చెప్పటం లేదు. కానీ ఆదాయం లేకుండా, కేవలం అప్పుల మీదనే ఆధారపడుతూ ఈ స్కీములు, బటన్లు అనే జోడెడ్ల బండిని ఎన్నాళ్ళు లాక్కొస్తారు అనేది ప్రధాన ప్రశ్న? జీఎస్టీ పెట్టినందుకు రాష్ట్రాలకు కేంద్రం ఇస్తున్న పరిహారం కూడా జూలై నెలతో పూర్తయింది. అంటే కేంద్ర గ్రాంట్లు కూడా ఇకపై గణనీయంగా తగ్గుతాయి.మార్కెట్ రుణాలతోనే సంక్షేమం నడిపిస్తామంటే ఎంతోకాలం సాగదు. పోనీ ఈ స్కీములు, వాటిల్లో ఇచ్చే డబ్బు ఏదైనా ఆదాయ సముపార్జన మార్గాలను చూపిస్తున్నాయా అంటే అదీ లేదు. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పారిశ్రామికీకరణ, గ్రామీణ మౌలిక సౌకర్యాలు, రవాణా, రోడ్లు... ఇవి ఆదాయం పెంచే మార్గాలు. వీటిలో రాష్ట్రాలు పెట్టుబడులు పెట్టాలి. అప్పుడు ఉద్యోగాలు వస్తాయి. పేదరికం క్రమానుగతంగా తగ్గుతుంది. గత మూడు నెలలలో ఆంధ్రప్రదేశ్ కాపిటల్ ఖర్చు అంటే ఏదైనా ఆదాయ సముపార్జనకు ఆస్కారమున్న పథకాల్లో పెట్టిన పెట్టుబడులు కేవలం రూ. 1900 కోట్లు అని బడ్జెట్ లెక్కలు. వేటిలో పెట్టారో ఏ పద్దు కింద వీటిని చూపిస్తున్నారో కూడా తెలీదు. ఈ స్థితి నుంచి బయటపడాలంటే ఒక్కటే మార్గం. అది ఆదాయం గణనీయంగా పెంచుకోవడం. ఇక్కడా చిత్రమైన స్థితే. క్రితం ఆర్థిక సంవత్సరంలో దేశంలో కెల్లా అత్యధిక వృద్ధి రేటు సాధించిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మనమీద విరుచుకుపడుతుంది. కానీ కిటుకు ఇక్కడే ఉంది. స్థూల రాష్ట్ర ఉత్పత్తి అంటే రాష్ట్రంలో జరిగిన మొత్తం క్రయ విక్రయాల ద్వారా ఆర్థిక విపణిలో వచ్చిన ఆదాయం. మనం సంపాదించిన ఆదాయం కంటే లక్ష కోట్లకు పైగా అప్పులు తెచ్చి ఆర్థిక రంగంలో పెట్టాం. నిజంగానే ఆ లక్ష కోట్లు ఒకటి రెండుసార్లు రొటేషన్ జరిగి వృద్ధి కనిపించింది. ఆ లక్ష కోట్లు లేకుండా మన ఆర్థిక వ్యవస్థలోనే ఆ లక్ష కోట్లు ఉత్పత్తి అయ్యి రొటేషన్ జరిగి ఉంటే, అంటే కొత్త పరిశ్రమలు, ఉద్యోగాల ద్వారా బయట డబ్బు రాష్ట్రంలోకి ప్రవహించి ఉంటే అది గొప్పతనం. అంతేకానీ, అప్పు తెచ్చి అది వృద్ధి అంటే ఎలా? ఆ అప్పు వడ్డీతో సహా తీర్చాలి కదా. వృద్ధి రేటులో ఇంకొక పార్శ్వం, వృద్ధి రెండు రకాలు. శాతాల్లో చూడడం, వచ్చిన డబ్బును అంటే నికర విలువను పరిగణనలోకి తీసుకోవడం. అంటే మహారాష్ట్ర మనకన్నా తక్కువ వృద్ధిరేటు ఉన్నంత మాత్రాన మనం వాళ్ళ కంటే గొప్ప కాదు. వృద్ధి తక్కువే, కానీ మనకంటే నికర విలువలో చాలా ఎత్తులో ఉన్నారు.

ఆదాయం పెంచుకోవడం అనేది నిర్వివాదాంశం. ద్రవ్యోల్బణం మళ్ళీ దేశవ్యాప్తంగా పెరుగుతోంది. ఆదాయమార్గాలు తగ్గాయంటే, తప్పనిసరి ఖర్చులు, జీతాలు, పింఛన్లు లాంటి వాటికి కూడా కష్టం రావచ్చు. మనం అప్పు చేసే వృద్ధి రేటు, మన జీఎస్డీపీకి చేరువ అవుతోంది అంటే, మనం అపాయానికి దగ్గరలో ఉన్నట్టు. రిజర్వ్ బ్యాంకు ప్రకారం ఆంధ్రప్రదేశ్ అప్పుల జీడీపీ నిష్పత్తి 2026 సంవత్సరానికి 34కు చేరుతుందని అంచనా. కానీ ఈ అప్పుల్లో కేంద్రం అనుమతించిన వాటినే కలిపారు.

కార్పొరేషన్ల ద్వారా అప్పులు, బ్యాంకుల్లో లిక్కర్ ఆదాయం తాకట్టు పెట్టి తెచ్చిన అప్పులు ఇత్యాదులు కలపలేదు. కలిపితే బహుశా నలభై శాతం దరిదాపులకు వస్తుందేమో. అప్పుడు మనకు పోటీ పంజాబ్ ఒక్కటే. రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం, ఆర్థిక రిస్క్ అంచనాలను పునర్ నిర్వచించుకోవాలి. అప్పులతో తట్టుకోగలిగే స్థాయి ఎంతో మరొక్కసారి ఆలోచించుకోవాలి. ఎంతసేపూ పంజాబ్, కేరళ, రాజస్థాన్, బిహార్ లాంటి రాష్ట్రాలతో అప్పుల్లో పోటీ పడడమే కానీ, మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా, లాంటి రాష్ట్రాలతో అభివృద్ధిలో పోటీపడాలని ఆలోచించకపోతే ఎలా?

## కశ్మీరుకు మందు 'మన్మోహన్-ముషార్రఫ్' ఫార్ములా!

ప్రభాకర్ వెంకటేష్ దేశ్‌పాండే ఒక ఐఐటీ గ్రాడ్యుయేట్. కశ్మీర్ సంక్షోభానికి పరిష్కారం కోసం మన్మోహన్-ముషార్రఫ్‌ల నాలుగు పాయింట్ల ఫార్ములాను అమలు చేయాలని కోరుతూ అతను సుప్రీంకోర్టులో ఇటీవల ప్రజా ప్రయోజన వాజ్యం వేశాడు. కశ్మీర్ సమస్యకు మిలటరీ పరిష్కారం ఎన్నటికీ ఉండదనీ, గత డెబ్బై ఏళ్లలో పాకిస్థాన్‌తో రెండున్నర యుద్ధాలు జరిగినా ప్రయోజనం లేదనీ అతను వాదించాడు. జస్టిస్ చంద్రచూడ్, హిమా కోహ్లీలతో కూడిన ధర్మాసనం ఇలాంటి వాదనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంటర్టయిన్ చేయమని చెబుతూ, అతన్ని తప్పుబడుతూ, 50,000 రూపాయల జరిమానా వేసింది. ప్రభాకర్ వెంకటేష్ దేశ్‌పాండే వేసిన పిటిషన్ ప్రజాప్రయోజన వాజ్యం పరిధికి మించినదనీ, విధానాల పరిధిలోకి న్యాయస్థానం ప్రవేశించలేదనీ ఈ ధర్మాసనం అన్నది. ఇలాంటి పిటిషన్ వేసి, న్యాయస్థానం సమయాన్ని వృథా చేసినందుకు పిటిషనర్‌కి జరిమానా విధిస్తున్నామని చెప్పింది. 'వేము వింటాము, కానీ మాకు సంబంధం లేని విషయాలను విన్నందుకు ఖర్చు ఉంటుంది' అని చెప్పింది. కశ్మీర్ సమస్య విషయంలో కోర్టుకు సంబంధం లేదని తెలియచేస్తూనే, ఇంకెవరూ ఇలాంటి సాహసం చేయకుండా ఈ జరిమానా విధింపు హెచ్చరించినట్లయ్యింది. ఈ సందర్భంగా మన్మోహన్-ముషార్రఫ్‌ల నాలుగు అంశాల ఫార్ములా మళ్లీ వెలుగులోకి వచ్చింది. డా. నీలా ఆలీఖాన్ (షేక్ అబ్దుల్లా మనవరాలు), ఏజీ నూరాని, సైఫుద్దీన్ సోజ్, మిర్వైజ్ ఉమర్ ఫరూక్ లాంటి అనేకమంది రాజకీయ, విద్యావేత్తలూ, మత పెద్దలూ అంగీకరించిన ఈ నాలుగు అంశాల ఫార్ములా కశ్మీర్ వివాదానికి సంబంధించి తాత్కాలిక పరిష్కారానికి ఒక దారిని సూచించింది. 1947 నుంచి కశ్మీరు రెండు భాగాలుగా భారత్, పాకిస్థాన్ దేశాల చేత పాలించబడుతున్న విషయం తెలిసిందే. ఈ రెండు దేశాలూ కశ్మీరును మొత్తంగా తమదని వాదిస్తున్నాయి. ఎన్నో దౌత్యపరమైన ప్రయత్నాలు జరిగాక, ఇరు దేశాల పంటి కింద రాయిగా ఉన్న కశ్మీర్ సమస్య పరిష్కారానికి నాలుగు అంశాల ఫార్ములాను అప్పటి భారతీయ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్, పాకిస్థాన్ సైనికాధ్యక్షుడు పర్వేజ్ ముషార్రఫ్‌లు కలిసి ప్రతిపాదించారు. సంతకాలు జరగకుండా ఆగిపోయిన ఈ ఫార్ములా నిజానికి కశ్మీర్ సంక్షోభానికి ఇప్పటి వరకూ వచ్చిన అనేక రాజకీయ పరిష్కారాలలో మేలైనది.ఈ ఫార్ములా ప్రకారం- 1) ఇరు కశ్మీరు ప్రాంతాల్లోనూ స్వయం ప్రతిపత్తికి లేక స్వయం పాలనకు అవకాశం కల్పించాలి 2) లైన్ ఆఫ్ కంట్రోలుకు అటూ ఇటూ ఉన్న సైన్యాన్ని- ముఖ్యంగా ప్రజలు నివసించే ప్రాంతాలలో- తగ్గించాలి. 3) విభజన రేఖకు ఇరువైపులా ఉన్న ప్రజలు ఒకవైపు నుంచి ఇంకొక వైపుకు స్వేచ్ఛగా ప్రయాణం చేయగలిగి ఉండాలి. 4) లైన్ ఆఫ్ కంట్రోలుకు ఇరువైపులా రెండు దేశాల పర్యవేక్షణలో కొన్ని యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. టూరిజం, ప్రయాణాలు, తీర్థయాత్రలు, వ్యాపారం, ఆరోగ్యం, చదువు, సంస్కృతి లాంటి సామాజిక ఆర్థిక అంశాలకు రెండు కశ్మీరుల మధ్య అనుమతి ఇవ్వటం వలన- సరిహద్దులూ అధీన రేఖలూ ప్రాముఖ్యం లేకుండా, చిత్రపటంలోని గీతలుగా మిగిలిపోతాయని ఈ ఫార్ములా సూచిస్తుంది. ఈ ఫార్ములా ఉత్తర ఐర్లాండుకూ యునైటెడ్ కింగ్ డమ్‌కూ మధ్య జరిగిన గుడ్ ఫ్రై డే ఒప్పందమంత ప్రాముఖ్యత కలిగినది. ఈ ఫార్ములా అమలులోకి వస్తే 'ఒక దేశం- రెండు పాలనా వ్యవస్థలు' అనే సూత్రం కింద హాంకాంగ్ చైనాతో సంబంధం లేకుండా తన స్వతంత్ర ఆర్థిక పాలనా విధానాలను ఏర్పర్చుకొన్నలాంటి సౌలభ్యం కశ్మీరుకు కలుగుతుంది.రెండు దేశాల పట్టువదలని వైఖరుల వల్ల ఈ ఫార్ములా ఇరు దేశ అధినేతల ఆమోదం పొందకుండా ఆగిపోయింది. అయినప్పటికీ దీని ప్రభావం వల్ల కొంత కాలం సానుకూల పవనాలు వీచాయి. వాజపేయి కాలంలో మొదలైన ఈ ప్రయత్నాలు 2005లో ప్రారంభమైన శ్రీనగర్-ముజఫరాబాద్ బస్సు సర్వీసుతో ఊపందుకున్నాయి. కశ్మీరు ఆర్థిక వ్యవస్థ వెన్ను విరుస్తూ గతంలో రెండు కశ్మీరీల మధ్య మూసుకొనిపోయిన వ్యాపార మార్గాలు మళ్లీ తెరుచుకున్నాయి. బస్ యాత్ర ప్రారంభం అయ్యే ఒక్క రోజు ముందు శ్రీనగర్‌లో బాంబు దాడి జరిగి టూరిజం సెంటరును ధ్వంసం చేసినా కూడా- ఎన్.ఎస్.ఏ సలహాను తోసిపుచ్చి ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ బస్ యాత్ర ప్రారంభానికి శ్రీనగర్ వెళ్లి జెండా ఊపారు. పూర్తిగా హింసా ప్రయోగం తగ్గిందని చెప్పలేము కానీ రెండు దేశాలు తమ దేశాల్లో ప్రజాస్వామిక వాతావరణాన్ని కొంతవరకు తీసుకొని రాగలిగారు. కొన్ని సార్వత్రిక ఎన్నికలను జరపగలిగారు. అయితే అది ఎన్నో రోజులు కొనసాగలేదు.భారత కశ్మీర్ వైపు నుంచి చూస్తే- మన్మోహన్, ముషార్రఫ్‌ల ఈ నాలుగు సూత్రాల ఫార్ములాను ఆల్ పార్టీస్ హుర్రియత్ కాన్ఫరెన్స్‌లోని రెండు వర్గాలు వ్యతిరేకించాయి. గతంలో వాగ్దానం చేసినట్లుగా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో రిఫరెండం జరగాలని అవి కోరుకుంటున్నాయి. జైల్లో ఉన్న యాసీన్ మాలిక్ నాయకత్వాన నడుస్తున్న జేకేఎల్ఎఫ్- రెండు కశ్మీరులకూ కలిపి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని డిమాండ్ చేస్తుంది.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన రేగా కాంతారావు, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



భద్రాద్రి కొత్తగూడెం ప్రజాపాలన ప్రతినిధి:జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు శ్రీ రేగా కాంతారావు , జిల్లా కలెక్టర్ శ్రీ దురిశెట్టి అనుదీప్ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూ, పరిపాలనను వ్యవసాయం వంటి అన్ని రంగాలను అభివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణనే సీఎం కేసీఆర్ పండగ చేస్తున్నారు అన్నారు, రంజాన్ కానీ, క్రిస్మస్ కానీ, బతుకమ్మ పండుగ గాని ప్రభుత్వమే ప్రజలకు బట్టలు పెట్టి పండుగను చేయడం దేశ చరిత్రలో ఎక్కడ లేదని అన్నారు, సీఎం కేసీఆర్ 2017లో బతుకమ్మ పండుగ అని రాష్ట్ర పండుగగా ప్రకటించారు అన్నారు, దారిద్ర రేఖకు దిగ్వానే ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేస్తున్నమన్నారు, తెలంగాణలోని ఆడపడుచులకు సారేగా చీరను బహుమతిగా సీఎం కేసీఆర్ ఇస్తున్నారు అన్నారు, బతుకమ్మ పండుగకు ఒక వారం ముందు నుంచి ఇళ్లలో హడావుడి మొదలవుతుందని ప్రధాన పండుగకు వారం రోజుల ముందు నుంచి తెలంగాణ ఆడపడుచులు చిన్న చిన్న బతుకమ్మలు తయారు చేసి పదిరోజులు సాయంత్రం బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతారని గుర్తు చేశారు, ఆ తర్వాత చెరువులో బతుకమ్మని నిమజ్జనం చేస్తారని, బతుకమ్మ పండుగ చివరి రోజు జరిగే వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని అన్నారు, తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారని, సీఎం కేసీఆర్ ఆడపడుచులకు చీరలను అందజేస్తున్నామన్నారు, మహిళలు అభివృద్ధికి ఎంతో కృషి ఉంటుందని వారన్నారు రాష్ట్రంలో ఆడబిడ్డలు ఆటపాటలతో సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలి అని సీఎం కేసీఆర్ మహిళలందరికీ బతుకమ్మ చీరలు అందజేస్తున్నామన్నారు బతుకమ్మ చీరల తయారీలో చేనేత కార్మికులకు భాగ్య సామ్యం చేస్తూ వారికి ఉపాధి భరోసా కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వర్లు , ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి భానుత్ హరిప్రియ నాయక్ , అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మెచ్చే నాగేశ్వర రావు , ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ తాత మధు , జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ , భద్రాచలం ఐటీడీఏ పీవో శ్రీ గౌతమ్ పోట్రు , జిల్లా ఫారెస్ట్ అధికారి %ణఖీూ% శ్రీ రంజిత్ నాయక్ , జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ కర్నాటి వెంకటేశ్వర్లు , పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 22న సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి. :సాగు భూముల సాధనకై 22న సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే చలో కలెక్టరేట్ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ తరతరాలుగా సాగు చేస్తున్నా సింగారం తాటిపర్తి కుర్మిద్ద నంది వనపర్తి గ్రామాల రక్షిత కౌలుదారులకు పట్టాలు ఇవ్వాలని . 18 సంవత్సరాల నుండి సాగిస్తున్న తమ్మలోనిగూడెం గ్రామ పేదలకు పట్టాలు ఇవ్వాలని . వెట్టి నుంచి విముక్తి ఐన బాండెడ్ లేబర్ కు ధరణిలో వచ్చిన మార్పుల వాల్ల ఇప్పటికి. పూర్తిగా రానివి గ్రామాలు (యాచారం మొగుళ్ళ పంపు గున్ గల్ ధర్మన్న గూడెం నల్లవెల్లి 10. మంది సింగారం 5 మందికి రాలేదు. ధర్మన్న గూడా గ్రామంలో 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు వారికీ పట్టాలు ఇయ్యాలి తదితర సమస్యల పరిష్కారానికై 22 న జరిగే కలెక్టర్ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరు.

## రుణాలు పంపిణీ చేసిన చైర్మన్ ప్రదీప్ రెడ్డి..



తల్లాడ, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన న్యూస్): మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీలో మంగళవారం 22 మందికి 16 లక్షలను సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు . రైతులందరూ తీసుకున్న రుణాలకు మార్చి 31 లోపు వడ్డీ కట్టి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో సొసైటీ అభివృద్ధికి విస్తృతంగా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ రమ్య శ్రీ, సూపర్వైజర్ ఓం ప్రకాష్ , సీఈవో ఒగ్గు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం సంపూర్ణ ఆరోగ్యం: ఏసిడిపిఓ కమల ప్రియ



బోనకల్, సెప్టెంబర్ 21 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని అన్ని గ్రామాలలో పోషకాహార మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రావినూతల గ్రామంలో పౌష్టికాహారం మహోత్సవాల్లో భాగంగా ఏ సి డి పి ఓ కమల ప్రియ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీడీపీఓ మాట్లాడుతూ తక్కువ ఖర్చులో లభించే అధిక పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కిశోర పాలికలకు వివరించారు. అనంతరం రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. ఐరన్ కలిగిన ఆకుకూరలు, కూరగాయల వంటి సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆర్ బి ఎస్ కే టీం వారు హెచ్బి టెస్ట్ లు నిర్వహించారు. వీరంతా కలిసి పోషకాహార ప్రాముఖ్యతను తెలిపేందుకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఇందిరా జ్యోతి, రావినూతల ఉపసర్పంచ్ బోయినపల్లి కొండలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, ఏఎన్ఎం సరోజ, అంగన్వాడి టీచర్లు శివ నాగేంద్ర, సిహెచ్ ఉష, బి ఉష, ఆలిస్, వై రమాదేవి పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు నిబంధనలు పాటించాలి: కవ్వాల్ టైగర్ జోన్ ఎఫ్ డి వో మాధవరావు




జన్నారం, సెప్టెంబర్ 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియాలో వేగము 30 వాహనాలు లోపు వెళ్లాలని ఎఫ్ డి వో మాధవరావు అన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కవ్వాల్ టైగర్ జోన్ రహదారి రోడ్డు తాళ్లపేట్ రెంజ్, జన్నారం రెంజ్, ఇందన్ పల్లి రెంజ్ లలో నాగబంధీ నిర్వహించామని, ముప్పది కీ,మీ స్పీడ్ మెయింటైన్ కు సంబంధించిన దాని వాహన దారులకు తెలియాజేశామని పేర్కొన్నారు. ఇరువైపులా పది మీటర్ల లోపు విలైన్స్ కనపడేటట్లు ఎర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో తాళ్లపేట్, జన్నారం, ఇందన్ పల్లి ల రేంజ్ ఎఫ్ అర్ వో, వాహన దారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో కాస్తు చేసుకొనివ్వడం లేదు: దళిత రైతు ఆందోళన




బెల్లంపల్లి సెప్టెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: గత ప్రభుత్వం ఇచ్చిన భూమిలో పంటలు పండించుకుందామని కాస్తు చేసుకోవడానికి పోతే అటవీశాఖ అధికారులు చేసుకొనివ్వడం లేదని దళిత రైతు ఆందోళన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని వెన్నెల మండలానికి చెందిన చిప్పకుర్తి రాజం అనే దళిత రైతు మంగళవారం స్థానిక బాబు క్యాంపు ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు, గతతెలుగుదేశం ప్రభుత్వం నెన్నెల మండల పరిధిలో నాలుగు ఎకరాల భూమిని ఇవ్వగా, ఐదు సంవత్సరాల పాటు వివిధ రకాల పంటలు పండించి గిట్టుబాటులేక బ్రతుకు దెరువు కోసం ఖమ్మం జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్, ప్రాంతానికి వలస పోయి, ఇటీవల తన భూమిని సాగు చేసుకోవడానికి వచ్చి సాగు చేస్తుంటే ఆటవిశాఖ అధికారులు వెళ్ళగొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.తనకు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన పాసుపుస్తకాలు మరియు రైతుబందు కింద వచ్చే డబ్బులను కూడా తీసుకుంటున్నానని, ఇవన్నీ చూపించిన అటవీశాఖ అధికారులు సస్సేమిరా అంటూ భూమిలోకి రావద్దని గెంటి వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.ఏది ఏమైనా గత ప్రభుత్వాలు ఇచ్చిన భూమిని, ప్రస్తుత ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడం ఆక్షేపనీయమని, తన భూమిని తనకే ఇప్పించాలని, అనవసరంగా అడ్డుకుంటున్న అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్కు, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మంజూరైన పలు చెక్కులను, ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్లను అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్, జడ్పీ చైర్పర్సన్ దావా వసంత



జగిత్యాల, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల రూరల్ మండల కన్నాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన 46 ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్లను లబ్ధిదారులకు అందజేసి, ఐదుగురికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1 లక్ష 35 వేల రూపాయల విలువగల చెక్కులను, ఒకరికి కల్యాణలక్ష్మి చెక్కును అందజేసి అనంతరం గ్రామంలో డిఎంఎఫ్టీ నిధులు 4.60 లక్షలతో నిర్మించిన తులసి మహిళ గ్రామ ఐక్య సంఘం భవనాన్ని ప్రారంభించి, సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ భూమిపూజ చేసినారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్ కు తిలకం దిద్ది, డప్పు చప్పుళ్ళు, బతుకమ్మలతో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, మండల రైతు బందు సమితి కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచ్ కొక్కు సుధాకర్, ఎంపీటీసీ రెడ్డి రత్న రవి, ఉప సర్పంచ్ లక్ష్మి, ఎంపిడిఓ రాజేశ్వరి, ఎపిఎం గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభు, నాయకులు మీసవేణు, జితేందర్, మురళి, రవి, గంగారాం, నారాయణ, శేకర్, యూత్ అధ్యక్షుడు మల్లేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ టిపి జెండా ఎగురవేస్తాం

**వైఎస్ఆర్ టిపి జిల్లా పరిశీలకులు బండారు అంజన్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజా పాలన : రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్టిపి జెండా ఎగురవేస్తామని వైఎస్సార్ టిపి జిల్లా పరిశీలకులు బండారు అంజన్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో వై ఎస్ ఆర్ టి పి జిల్లా అధ్యక్షుడు మామిడి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ నియంత పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైందని తెలిపారు ఒంటెత్తు పోకడలతో ఏ మంత్రిని ఎమ్మెల్యేలను దరిదాపుల్లోకి రానివ్వడం లేదని విమర్శించారు తానే ఏకచత్రాధిపత్యం వహిస్తూ రాచరిక పాలన కొనసాగిస్తున్నారని ఘాటుగా స్పందించారు వైఎస్సార్ టిడిపి వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయ వైఎస్ షర్మిల సమావేశాలకు జనం తండోప తండాలుగా తరలి వస్తున్నారని గుర్తు చేశారు వైయస్ షర్మిల చేపట్టిన పాదయాత్రతో సీఎం కేసీఆర్ వెన్నులో వణుకు పుడుతుందని తెలిపారు ఈ సమావేశంలో వై.ఎస్.ఆర్.టి.పి పాదయాత్ర పరిశీలకులు శాంతి కుమార్ వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వసంత్ కుమార్ ధరూర్ మండల ఇన్చార్జ్ రత్నం ప్రసాద్ కుమార్ బందయ్యా గోవర్ధన్ రెడ్డి రమేష్ వెంకటేష్ తదితర వై.ఎస్.ఆర్.టి.పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5,50,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ తేదీ 20 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతుర్కయంజాల్ మున్సిపాలిటీలోని కోహెడకి చెందిన యం.నాగార్జున గారికి 60,000 రూపాయల, ఇంజాపూర్ కి చెందిన ఎన్. మోహన్ గారికి 53,500 రూపాయల,అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని బాచారం గ్రామానికి చెందిన బి.అలివేలు గారికి 40,000 రూపాయల,పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలోని తట్టిఅన్నారంకి చెందిన బి. శివ గారికి 28,000 రూపాయల,మంచాల మండల కేంద్రానికి చెందిన జి.జెలేందర్ కి 24,000 రూపాయల,తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ కి చెందిన ఎన్. డీలి కి 18,000రూపాయల,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బి. రమేష్ కి 60,000 రూపాయల,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన వై.మల్లయ్య కి 42,000 రూపాయల,అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రానికి చెందిన ఫాతిమా బేగం 22,000 రూపాయల,మంచాల మండలంలోని తిప్పాయి గూడ చెందిన కె.కృష్ణ కి 31,000 రూపాయల,మంచాల మండలంలోని ఆంబోత్ తాండ కి చెందిన ఏ.సిద్ధ కి 46,000 రూపాయల,మంచాల మండలంలోని చెన్నారెడ్డిగూడ గ్రామానికి చెందిన కె.మసృ గారికి 60,000 రూపాయల, ఆర్. హస్లీ గారికి 26,000రూపాయల.యాచారం మండలంలోని మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన బి. ఈశ్వరమ్మ గారికి 40,000 రూపాయల.మొత్తంగా 5,50,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఆయా ప్రజాప్రతినిధులతో కలిసి తన క్యాంపు కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి .

## లంబాడీలను ఎస్టీల నుండి తొలగించాలి



ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 20 (ప్రజాపాలన, ప్రతినిధి) : లంబాడీలను ఎస్ టి జాబితా నుండి తొలగించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కొట్నాక విజయ్ డిమాండ్ చేశారు. ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని తిర్యానీ నుండి చేపట్టిన చలో జోడేఘాట్ యాత్ర ఐదవ రోజు జిల్లా కేంద్రానికి చేరుకోగా, అంబేద్కర్ చౌక్ వద్ద ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కొట్నాక విజయ్ మాట్లాడుతూ చట్టబద్ధత లేని లంబాడీలను దేశం మొత్తం ఎస్టీలలో కలుపుదామని చెప్పడం దారుణం అన్నారు. సీఎం కేసీఆర్ ఆదివాసి ప్రజలను అనిసి వేసే కుట్రతో ఉన్నాడని, 10 శాతం రిజర్వేషన్ అంటూ ఓట్ల కోసమే డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. దమ్ముంటే చట్టబద్ధత లేని లంబాడీలను తొలగించాలని అన్నారు. అంతేగాని రిజర్వేషన్ ల పేరిట ఆదివాసీ గిరిజనులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేయవద్దన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసి మహిళ ను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన అప్పుడు ఆదివాసి మహిళ కు మద్దతు ఇవ్వకుండా ఉండి, ఇప్పుడు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకూ ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి, ఉపాధ్యక్షుడు కోవా విజయ్, నాయకులు ధర్మో, భగవంతరావు, సుభాష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోయే భవనం గోడలు పైనే..
# నూతన బడి చేపట్టాలని చూస్తున్న ఇంజనీర్ అధికారులు




భద్రాద్రి కొత్తగూడెం ప్రజాపాలన ప్రతినిధి:బూర్గంపాడు మండలం సారపాక ప్రాంతంలోని మసీద్ రోడ్ నందు ఉన్న ఎంపీపీఎస్ పాఠశాల ఎంతో పురాతనమైనది పాఠశాల అని స్థానిక తల్లిదండ్రులు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మనఊరు–మనబడి నిర్మాణం పేరుతో పాఠశాలల మరమ్మతుల నిర్మాణం కోసం 18 లక్షల రూపాయల పైచిలుకు వెచ్చించింది.పురాతన పాఠశాలలను తొలగించి నూతన భవనాలను నిర్మించాలని ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు,పాఠశాల ఎస్ఎంసీ కమిటీ సభ్యులతో కలిసి తీర్మానం చేసిన సంగతి తెలిసిందే.అయితే పట్టణంలో గత 30 సవంత్సరాల నుంచి ఎంపీపీఎస్ పాఠశాల ఉందని,ఆపాఠశాల గోడలు, గతంలో పిల్లర్ లేకుండా నిర్మించడం జరిగిందని ఇప్పుడు ఆ గోడలు కూలిపోయే స్థితిలో ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుతున్నారు.మనఊరు–మనబడి పేరుతో ఎంపీపీఎస్ నూతన పాఠశాల నిర్మాణం చేపట్టాల్సింది ఉండగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పాత పాఠశాలపైనే నిర్మాణం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.పాత బడి వద్దు..కొత్త బడే ముద్దని తల్లిదండ్రులు చెబుతున్నారు.గత కొన్ని సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు ఇదే బడిలో చదువుకున్నామని అప్పుడే గోడలు, కూలిపోయే స్థితిలో ఉండేయని తెలిపారు.అలాంటిది ఏ ఉద్దేశంతో పాత బడిపై నిర్మాణం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు .ప్రభుత్వం నూతన నిర్మాణం చేపట్టామని నిధులు కేటాయిస్తే నిధులు పక్కదారి పట్టించి పాతబడిపై అడపా దడపా నిర్మాణం చేస్తున్నారని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై భవన నిర్మాణం పరిరక్షిస్తున్న ఇంజనీర్ ను ప్రశ్నిస్తే మీకేం తెలుసు మా కంటే ఎక్కువ మీకు తెలుసా అంటూ తల్లిదండ్రుల పై తిరుగుబాటు చేస్తున్నాడని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలక్టర్ స్పందించి గాలిలో నిర్మించే భవనాలు కాకుండా పూర్తిస్థాయిలో పాఠశాల భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకొని వీరికి ఇచ్చినటువంటి ,లైసెన్స్ రద్దు చేసి మరో కాంట్రాక్టర్ తో మరో ఇంజనీరును పెట్టి నూతన భవనం నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.లేనిచో పాఠశాల భవనం ముందు నిరాహార దీక్ష చేస్తామని తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు...

## జగ్గారెడ్డి మాట్లాడుతుంగా వెళ్లిపోయిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

సంగారెడ్డి: నగరంలో జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీఆర్ఎస్ ఎమ్మెల్యే భూపాల్?రెడ్డి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే జగ్గారెడ్డి.. సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలు చెబుతుండగా.. లంచ్ టైమ్ అంటూ ఎమ్మెల్యే భూపాల్?రెడ్డి అభ్యంతరం చెప్పారు. "అందరూ మాట్లాడేటప్పుడు నేను విన్నాను.. నేను మాట్లాడేటప్పుడూ అందరూ వినాలి" అని ఎమ్మెల్యే జగ్గారెడ్డి సూచించారు. ఎమ్మెల్యే ప్రొటోకాల్ ప్రకారమే సమస్యలు చెప్పేందుకు వచ్చానని, రాజకీయాలు మట్లాడుదామంటే తాను సిద్ధమేనని జగ్గారెడ్డి అన్నారు. సమస్యలు చెప్పుకోవచ్చుంటూ జగ్గారెడ్డి మాట్లాడుతుండగానే సమావేశం నుంచి టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్లిపోయారు.



# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |



## పులుమామిడి వృద్ధ దంపతులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజా పాలన : చేతిలో అధికారం ఉంది. స్థానిక ఎస్సై అండదండలు పుష్కలంగా ఉన్నాయి. న్యాయాన్యాలను ధర్మాధర్మాలు మరిచి తాను కోరుకున్నదే జరగాలనే మంకుపట్టుతో బలవంతంగానైనా భూములను లాక్కోవడం పులుమామిడి ఎంపీటీసీ భర్త సోమన్నోల్ల రామకృష్ణారెడ్డికి సాధారణ విషయమే. నవాబ్ పేట్ మండల పరిధిలోని పులుమామిడి గ్రామానికి చెందిన తెలుగు రాఘవేందర్ తల్లిదండ్రులు తెలుగు యాదయ్య భారతమ్మ భార్య గాయత్రీలపై పులుమామిడి ఎంపీటీసీ భర్త సోమన్నోల్ల రామకృష్ణారెడ్డి, అతని భార్య. సోదరుడు శ్రీనివాస్ రెడ్డి, అతని భార్యలతో కలిసి విచక్షణారహితంగా దాడి చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వివేకవాణి విద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఒంటరిగా ఉన్న వృద్ధ దంపతులు తెలుగు యాదయ్య భారతమ్మ తెలుగు రాఘవేందర్ భార్య గాయత్రీలపై దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. రక్త గాయాలు వచ్చేంతవరకు చితక బాదడం చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడమేనని ఘాటుగా స్పందించారు. భూ సమస్యలు ఏమైనా ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని హితవు పలికారు. పైశాచికంగా క్రూరంగా ఒక రౌడీ లాగా వ్యవహరించడం అధికార టీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ భర్త సోమన్నోల్ల రామకృష్ణారెడ్డికి తగదని తెలిపారు. సాధారణంగా మురుదిరాజ్ సామాజిక వర్గం సౌమ్యులు సహృదయులుగా ఉంటారని చెప్పారు. ముదిరాజుల సహనాన్ని పరీక్షిస్తే తట్టుకోలేరని హెచ్చరించారు. ఒక రాజకీయ నాయకుడై పదిమందికి బుద్ధి చెప్పే స్థితిలో ఉన్న పులుమామిడి ఎంపీటీసీ భర్త భూమి కోసం తానే గడ్డి తిన్నాడని ఘాటుగా స్పందించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం పోలీసు వ్యవస్థకే సవాలుగా విసిరాడని స్పష్టం చేశారు. దోషులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. వికారాబాద్ జిల్లా ప్రాంతంలో ఇప్పటివరకు 5 మంది ముదిరాజ్ సామాజిక వర్గంపై దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వ్యవస్థ పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ దుద్యాల లక్ష్మణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి మాణిక్యం వికారాబాద్ పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జి లక్ష్మణ్ నియోజకవర్గ అధ్యక్షుడు బి.ఆర్ శేఖర్ పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు రామస్వామి గొర్రెంక వెంకటయ్య వివేకవాణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నాగయ్య మల్లేశం నవాబ్ పేట్ మండల అధ్యక్షుడు మాణయ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చెయ్యాలి: కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు



మధిర సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన అభినందన సభఅసెంబ్లీ కన్వీనర్ గా నియమితులైనా ఏలూరి నాగేశ్వరావు నియోజకవర్గ ముఖ్య నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసారు. మధిర నియోజకవర్గం స్థాయి మండల, జిల్లా మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక రెడ్డి గార్డెన్ నందు జరిగినది. ఈ కార్యక్రమానికి లిజిల్లా ప్రముఖ్ కొండా హరీష్ , దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరావు ముఖ్యులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మండలాలలో బూత్ స్థాయి లో పార్టీ నిర్మాణం జరగాలని కార్యకర్తలకు సూసించారు. మధిర అసెంబ్లీ కన్వీనర్ గా నియమితులైన మధిర మండల మల్లవరం గ్రామానికి చెందిన లిబిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు నియోజకవర్గ స్థాయి లో ఘనంగా సన్మానించారు. ఏలూరి నాగేశ్వరావు మాట్లాడుతూ నాకు నియోజకవర్గ భాద్యత కల్పించిన లిరాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మరియు రాష్ట్ర జిల్లా మండల నాయకులకు ధన్యవాదములు.తెలియజేస్తున్నాను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నియోజకవర్గస్థాయి లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అందర్నీ కలుపుకుంటూ బిజెపి పార్టీని కార్యకర్తలు అభిమానులు ముందుకెళ్తారని వారు తెలిపారు, ప్రజా సమస్యలపై స్పందించి పరిస్కార దిశగా ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా దళిత మోర్చా కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు,మధిర అర్బన్ అధ్యక్షులు పాపట్ల రమేష్, బోనకల్ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు,,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు ముక్కపాటి శ్రీనివాసరావు, చంద్రమౌళి, మిరియాల నాగేశ్వరావు, మధిర రూరల్ మండల సీనియర్ బిజెపి నాయకులు కొప్పురావూరి యోగేశ్వరావు, సోమేశ్వరావు, పట్టణ ఉపాధ్యక్షులు మాదిరాజు సాయిరాం, కోనా నరసింహారావు, జీవి,కనపర్తి ప్రకాశరావు, ఖాజామియా, మోహనరావు శ్యామ్, రామకృష్ణ,తదితర యువమోర్చ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం




జన్నారం, సెప్టెంబర్ 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఎఆర్ఎస్ డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా బోధిస్తున్న చేర్లపల్లి గ్రామానికి చెందిన దండవేని శ్రీనివాస్ ముదిరాజ్ ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అధ్యాపాక బహుమతి లభించినందున మంగళవారం వర్కస్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లేక్చరర్స్ ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ ఖూసీ భవనంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అధ్యాపక బహుమతులను, గెలుపొందిన అధ్యాపకులకు ప్రధాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిగంటి లక్ష్మణ్ వర్మ, పేరం మహేందర్ , గంగన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్ పుస్తకాల అందజేత



జన్నారం, సెప్టెంబర్ 20, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల బోధనకై ఐఐటీ ఫౌండేషన్ ప్రాజెక్టర్ పుస్తకాలను ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మార్కులనే ప్రమాణంగా తీసుకోకూడదని విద్యను అభ్యసించేందుకు ఎన్నో నూతన విధానాలు వస్తున్నాయని తెలిపారు .మంచిర్యాల డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలమడుగు వాస్తవ్యులు యాదగిరి శేఖర్ రావు ఉన్న ఊరు పై మమకారంతో తాను చదివిన పాఠశాలకు ప్రాజెక్టర్ ఐఐటి ఫౌండేషన్ పుస్తకాలను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావును డీఈవో వెంకటేశ్వర్లు శ్యామ్ నాయక్ లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, సర్పంచ్ కార్తిక రావు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి , ఆలయ కమిటీ చైర్మన్ స్వదేశ్ కుమార్, పాఠశాల హెచ్ఎం ప్రభాకర్, ఎన్ సి సి కట్టా రాజమౌళి, రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన గురువయ్య గౌడ్



చేవెళ్ల,సెప్టెంబర్19( ప్రజా పాలన ) చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల నూతన సీఐగా గోపగాని గురువయ్య గౌడ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు షాబాద్ సిఐగా పనిచేసిన అశోక్ సిపి కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో చేవెళ్ల ట్రాఫిక్ సిఐ గా పనిచేస్తున్న గోపగాని గురువయ్య గౌడ్ ను నియమిస్తూ సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షాబాద్ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన గురవయ్య గౌడ్ మాట్లాడుతూ... శాంతి భద్రత విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామని అన్నారు . శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. షాబాద్ మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని, గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితులలోనూ రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.

చేవెళ్ల ప్రజల మన్ననలు పొందిన గురువయ్య గౌడ్

చేవెళ్ల మండల పరిధిలో పనిచేసిన రోజులలో గుంతలు పడ్డ రోడ్లను పూడ్చుడం, ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వర్షాకాలంలో చేవెళ్ల మండల పరిధిలోని రహదారులపై గుంతలు ఏర్పడితే సిఐ గురువయ్య గౌడ్ స్వయంగా తన సొంత ఖర్చులతో ఆ రోడ్ల యొక్క గుంతలను పూడ్చుడం వంటి కార్యక్రమాలు పూర్తి చేసి చేవెళ్ల మండల ప్రజల మన్ననలు పొందారు.


## గోలేటి వర్క్ షాప్ లో సరిపడ ఉద్యోగులను నియమించాలి: మల్రాజు శ్రీనివాసరావు



బెల్లంపల్లి సెప్టెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి ఏరియా గోలేటి వర్క్ షాప్ లో తగినంత మంది ఉద్యోగులను నియమించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మల్రాజ్ శ్రీనివాస్ రావు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏరియా వర్క్ షాప్ లో ద్వారా సమావేశంలో మాట్లాడారు, వర్క్ షాప్ లో చాలామంది కార్మికులు పదవి విరమణ చేయడం తో ఉన్న కార్మికుల పైన పని భారం పడుతుందని, ముఖ్యంగా జనరల్ మజ్దూర్, ఎలక్ట్రిషన్ల, కొరత తీవ్రంగా ఉందని, ఫలితంగా పనులు సరిగా సాగడం లేదని అన్నారు, వెంటనే ఆయా డెసిగ్నేషన్లకు సరిపడ కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు.కార్మికులకు రావలసిన లాభాల వాటా డబ్బులను వచ్చే నెలలో చెల్లించ డానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగం ప్రచార కార్యదర్శి ప్రకాశరావు, 11 మెన్ కమిటీ సభ్యులు మంగిలాల్, ఏరియా అదనపు కార్యదర్శి కుమారస్వామి, ఫిట్ కార్యదర్శి రాజేశం, అదనపు ఫిట్ కార్యదర్శి చంద్రయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ దాస్, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## మలుపు



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

నేను నాస్తిక గోరా, హేతువాద సి.వి. పుస్తకాలు, పత్రికలు తెప్పించి ఇతరుల చేత కూడా చదివించేవాడిని. అంబేద్కరిజానికి ఆచరణ తక్కువై విప్లవ భావజాల, విప్లవ ఉద్యమాల ప్రభావం ఎన్నో రెట్లు పెరిగాయి. అలా ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం, విప్లవ సంస్థల పరిధిలోకి చేరాను. రకరకాల కార్యక్రమాలు, పనులు నిర్వహిస్తూ వచ్చాను. కొండపల్లి సీతారామయ్య గ్రూపు, చంద్రపుల్లా రెడ్డి గ్రూపు అంటూ రెండు వుండేవి. వాటి మధ్య వుండే విభేదాలు అర్థమయ్యేవి కావు. మాది కరెక్టు, మాది కరెక్టు అంటూ ఎవరికి వారు వాదిస్తుంటే కన్ఫ్యూజన్‌గా వుండేది. తెచ్చి పెట్టిన కృత్రిమ విభేదాలు అన్పించేవి. వారితో వాదించడం వల్ల ఉపయోగం లేదని భావించే వాడిని. ఆచరణలో ఇరు గ్రూపులతో కలిసి పనిచేసేవాడిని. క్రమంగా ఏదో ఒక వైపు ఉండాలని డిమాండ్ చేసే క్రమం పెరిగింది.

ఇలా 1977-80ల మధ్య నాలో నాలుగు వాదాలు కొనసాగాయి. లేదా ప్రభావం వేసాయి. వాటి ప్రభావంతో నాలుగు క్షేత్రాల్లో ఏకకాలంలో పనిచేసాను.

1. బౌద్ధం - అంబేద్కరిజం
2. విప్లవ భావధార, విప్లవ ఉద్యమాలు, కులాతీత, మతాతీత దృక్పథం
3. బలహీనంగానైనా ఆరెస్సెస్ చెప్పిన దేశభక్తి, త్యాగశీలత, క్రమశిక్షణ
4. నాస్తిక హేతువాదాలు

* * *

కరీంనగర్ జిల్లా వార్డెన్స్ అండ్ మ్యాట్రెన్స్ అసోసియేషన్ కార్యక్రమాలు విస్తరించాయి. తెలంగాణ స్థాయిలో వార్డెన్‌ల సంఘాన్ని బలోపేతం చేయాలని పూనుకున్నాము. హైదరాబాద్ నగరంలో ఉండేవారికి అన్ని పనులు సజావుగా సాగుతుండేవి. వారికి అధికారులు భయపడుతుండేవారు. జిల్లాల్లో పరిస్థితులు వేరు. గ్రామాల్లో హాస్టళ్లు ఉన్నచోట రాజకీయాల జోక్యం, స్థానిక యువకుల జోక్యంతో అనేక సమస్యలు. కరీంనగర్ కేంద్రంగా తెలంగాణ స్థాయిలో హాస్టళ్ల లిస్టు సేకరించి రెగ్యులర్‌గా ఉత్తరాలు, సర్కులర్‌లు పంపేవాళ్లం. 'సంఘమిత్ర' పత్రిక పోస్టు చేసేవాళ్లం. మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా వార్డెన్‌లు బాగా చురుకుగా ఉండేవాళ్లు. వారి పనులు వాళ్లు అధికారుల సమన్వయంతో చక్కదిద్దుకునేవారు. వాళు రాష్ట్రస్థాయి నిర్మాణానికి చొరవ చూపలేదు.

***తెలంగాణ వార్డెన్స్ అండ్ మ్యాట్రెన్స్ రాష్ట్ర మహాసభ జనవరి 1978 :***

దాంతో తెలంగాణ వార్డెన్స్ అండ్ మ్యాట్రెన్స్ మహాసభ కరీంనగర్‌లో నిర్వహించాలని భావించాము. కరీంనగర్ జిల్లా వార్డెన్స్ అండ్ మ్యాట్రెన్స్ సర్వసభ్య సమావేశం ఈ విషయంపై నిర్ణయం తీసుకుంది. 1978 జనవరి 11 రోజన కరీంనగర్‌లో తెలంగాణ మహాసభలు జరుగుతాయని అందరికి లేఖలు రాయడం జరిగింది. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశాము. కరీంనగర్‌లో 1978 జనవరి 11న తెలంగాణ వార్డెన్స్ అండ్ మ్యాట్రెన్స్ రాష్ట్ర మహాసభలు జరిగాయి. వార్డెన్‌లు చందర్‌రావు, పి. నారాయణ, జె. పోచయ్య, కె. పోచయ్య, సముద్రాల భూమయ్య, జనార్ధన్‌రావు, సాయన్న తదితరులు ఈ సమావేశాలకు చురుకుగా బాధ్యతలు పంచుకున్నారు. భోజనాలు ఏర్పాటు చేశాము. బ్యానర్లు రాయించాము. అందరికి వసతి ఏర్పాట్లు చేశాము. సమావేశంలో వార్డెన్‌ల సమస్యలు, ప్రమోషన్లు వగైరాలతోపాటు వార్డెన్‌లు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఐక్యత అవసరం. ఈ విషయంపై పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. మహబూబ్‌నగర్ వార్డెన్‌ల సంఘ నాయకులు మహబూబ్‌నగర్ నుండి ఒక బస్సు వేసుకొని వచ్చారు. సామాజిక సమస్యల గురించి మనం మాట్లాడాల్సిన అవసరం లేదని అన్నారు.

వార్డెన్‌లు ఎదుర్కొనే సమస్యలు స్థానికంగా ఉండే యువకులు, నాయకులు, సర్పంచ్‌లు, విద్యార్థి సంఘాల నుండి ఎదురవుతుంటాయి. వాటిని ఎదుర్కోవడానికి, విద్యార్థులకు సేవ చేయడానికి అధికారులు సహకరించడం అవసరం. అందుకు భిన్నంగా అలాంటి సమస్యలు వచ్చినప్పుడు బ్లాక్‌మెయిల్ చేసి సస్పెండ్ చేయడం సరికాదని, ఇతర జిల్లాలవారు చర్చించారు. కరీంనగర్ జిల్లా వాళ్లం ఇదే విషయంపై తీవ్రంగా వాదించాము. వాటిని స్వయంగా ఎక్కడికక్కడ కలిసిమెలిసి ఉంటూ పరిష్కరించుకోవాలని, సీనియర్ వార్డెన్‌లు వాదించారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ప్రజాపాలన ప్రతినిధి:మణుగూరు లో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలియజేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేతలుగత 12 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మణుగూరు కూనవరం రైల్వే గేట్ సమీపంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమ్మె శిబిరాన్ని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు , భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు గౌని నాగేశ్వరరావు ,కందగట్ల సురేందర్, పి ఓ డబ్ల్యు నాయకురాలు మూతి మహాలక్ష్మి, ఇతర నాయకుల తో కలిసి సందర్శించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఆవునూరి మధు మాట్లాడుతూ ... సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతన పెంపు ప్రభుత్వ జీవో 22 ప్రకారం అన్ స్కిల్ కార్మికులకు రోజుకు కనీస వేతనం 750 రూపాయలు ఇవ్వాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని , సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, తదితర డిమాండ్లతో గత 12 రోజులుగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ , కెసిఆర్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తున్నాయని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో తమ బతుకులు బాగుపడతాయని భావించిన అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం బం తెలంగాణగా మారుస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. సమస్యలు చెప్పుకుందామంటే నిర్బంధాలు , అణచివేత, లాటిచార్జీలు , కేసులు, అరెస్టులతో నిరంకుశ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం , సింగరేణి యాజమాన్యం మొండివైఖరి మార్చుకొని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు.

# పోడు భూముల సమస్యల గురించి జిల్లాస్థాయి విస్తృత సమావేశం...



భద్రాద్రి కొత్తగూడెం ప్రజాపాలన ప్రతినిధి:జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం నందు పోడు భూముల జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీ దురిశెట్టి అనుదీప్ గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు... తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ఐ% పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూ,పోడు భూముల సమస్య పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అనుసరించి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసిందన్నారు, అందులో పేర్కొన్న మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు, జిల్లాల అడవి సంపదను సంరక్షించుకోవడంతో పాటు అర్హులైన పోడు సాగుదారులకు పట్టాల అందరికీ హక్కు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ తాత మధు, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వర్లు , ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ , అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ మెచ్చ నాగేశ్వరరావు , జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీ కోరం కనకయ్య , హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు, జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ , భద్రాచలం %×ఙణూ్రూ% శ్రీ గౌతమ్ పోట్రు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ కర్నాటి వెంకటేశ్వర్లు , జిల్లా ఫారెస్ట్ అధికారి %ణఖీ% శ్రీ రంజిత్ నాయక్ జిల్లా ఉన్నతాధికారులు పలు శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిధులు వాటి వివరాలు ఇవ్వాలి..



పాలేరు సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి :భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జాతీయ కార్యవర్గ సభ్యులు గౌరవనీయులు ఇంద్రసేనారెడ్డి గారి గొప్ప ఆలోచన మేరకు వారి ఆదేశానుసరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సమాచార హక్కు చట్టం కింద 2014 నుంచి 2020 వరకు కేంద్ర ప్రభుత్వం నిధుల వాటి వివరాల కోసం గ్రామపంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవోలను అగ్రికల్చర్ ఆఫీసర్లను సమాచారం కోసం దరఖాస్తులు ఇవ్వటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మూటాపురం గ్రామంలో ఈరోజు గ్రామ కార్యదర్శికి సమాచారం కోసం దరఖాస్తు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ బూత్ అధ్యక్షుడు భాగం సతీష్ తూము భీష్మ ఏలూరి శ్రీను కార్యక్రమంలో పాల్గొన్నారు

# వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 20 సెప్టెంబర్ ప్రజా పాలన : వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు గత 58 రోజులుగా తమ డిమాండ్ల కోసం నిరవధిక దీక్ష చేస్తున్నారు. దీక్ష శిబిరాన్ని సందర్శించి వీఆర్ఏలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుందని తెలిపారు. అసెంబ్లీలో ప్రకటించిన పెస్కేల్ ను వెంటనే అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల రఘుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షులు రత్నా రెడ్డి, నర్సిములు, మహిపాల్ రెడ్డి, కమాల్ రెడ్డి, కిష్టా రెడ్డి, కౌన్సిలర్ లు మురళి. రెడ్యానాయక్, చాపల శ్రీనివాస్ ముదిరాజ్ బాలకృష్ణ, విజయ్ కుమార్, సంజీవ్, కరీం. మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సండ్ర..



తల్లాడ, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామ మాజీ సర్పంచ్ గణేశుల నరసింహారావు (72) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గణేశుల రవిని ఆయన మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నివాళులర్పించిన వారిలో డి సి ఎం ఎస్ చైర్మన్ రాయల శేషగిరి రావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వైరా ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, ఉన్నారు.

# తుమ్మలను కలిసిన ముస్లిం మతపెద్ద నాగుల్ మీరా..



తల్లాడ, సెప్టెంబర్ 20 (ప్రజాపాలన న్యూస్): రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన ముస్లిం మతపెద్ద బేగ్ నాగుల్ మీరా మంగళవారం కలిశారు. తుమ్మల స్వగ్రామమైన గండుగలపల్లి గ్రామంలో ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. తుమ్మలను కలిసిన వారిలో ముస్లిం మత పెద్దలు బేగ్ నాగుల్ మీరా, పఠాన్ అక్బర్, షేక్ సలీం, షేక్ సైదా, కాంపాటి పుల్లారావు ఉన్నారు.

# టిపీసీసీ మెంబర్ గా ఎన్నికైన రాయల నాగేశ్వరరావు..



పాలేరు సెప్టెంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రము లో తెలంగాణ పీసీసీ మెంబర్ గా ఎన్నికైన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు,శుభాకాంక్షలు తెలియజేసి నేలకొండపల్లి మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రీపోతుల అంజనీ, ఆధ్వర్యంలో ఘనంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమాన్ని ఉద్దేశించి జెర్రీపోతుల అంజనీ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ లో నిరంతరం ప్రజా సమస్యల పై పోరాడే నాయుకుడు రాయల నాగేశ్వరరావు అలాంటి కష్ట పడి పని చేసే వ్యక్తికి పిసిసి మెంబర్ గా పదివి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రతేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్.కె.యాకుబ్,రాచకొండ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి యదార్ధగాధే మా సూరీడు చిత్రం: పి సి ఆదిత్య




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):నల్లగొండ వాసి భూతం ముత్యాలు అనే ఒక సామాన్యుడి జీవితాన్ని కాకతీయ యూనివర్సిటీ పాఠ్య అంశంగా తీసుకొన్న యధార్థగాధకు దృశ్యరూపమే మా సూరీడు చిత్రం అన్నారు దర్శకుడు పి సి ఆదిత్య.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన చిత్ర పోస్టర్ ఆవిష్కరణ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు మాట్లాడుతూ గొప్ప రచనలు చేసిన భూతం ముత్యాలు జీవితాన్ని ఆధారంగా చేసుకొని వస్తున్న ఈ సూరీడు చిత్రాన్ని ప్రజలందరూ ఆదరించాలని అన్నారు. క్రమశిక్షణ, అంకిత భావం ఉన్న వారికి ఎల్లప్పుడూ విజయాలే వస్తాయాన్ని అందుకు ఆయన గురువు దాసరి నారాయణ ఒక గొప్ప ఉదాహరణ అని అన్నారు.తదనంతరం ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు తొలి క్లాప్ నివ్వగా, జ్యోతి కెమెరా స్విచ్ ఆన్ చేశారు.ఈ కార్యక్రమం లో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు, ప్రొఫెసర్ ఆశా జ్యోతి,కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఐలయ్య,కవి వేముల ఎల్లయ్య,భూతం ముత్యాలు చిత్ర నటీనటులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జమలాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆదాయం రూ.29,86,802



ఎర్రుపాలెం సెప్టెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రుపాలెంమండలం జమలాపురంగ్రామం లో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం పుణ్యక్షేత్రం నందు భక్తులు స్వామి వారికి సమర్పించిన 88 రోజుల కానుకల హుండీలను నేడు విప్పి లెక్కించడం జరిగింది. ఈ లెక్కింపు ద్వారా స్వామివారికి 29,86,802- రూపాయలు ఆదాయం వచ్చింది.సదరు హుండీలను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీ కె. జగన్మోహన్ రావు మరియు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ ఉప్పల కృష్ణమోహన్ శర్మ ఆధ్వర్యంలో విప్పడం జరిగినది. దేవాదాయశాఖ, ఖమ్మం డివిజన్ పరిశీలకులు శ్రీమతి ఆర్. సమత పర్యవేక్షణ నిర్వహించినారు ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ సూపరింటెండెంట్ బి. శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమారి మరియు ఖమ్మం జిల్లా, కృష్ణా జిల్లాకు చెందిన సత్యసాయి సేవా సమితి సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## స్లో అండ్ స్టడీగా పాన్ ఇండియా స్టార్ ప్లాన్స్..!?



పాన్ ఇండియా చిత్రాలతో టాలీవుడ్ అంతర్జాతీయ ఖ్యాతిని పొందిన తర్వాత.. ఇతర భాషల నటీనటులు తెలుగు సినిమా మీద ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. మార్కెట్ పెద్దది కావడంతో ఇక్కడ క్రేజ్ తెచ్చుకోడానికి.. స్టార్డమ్ క్రియేట్ చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తమిళ మలయాళ హీరోలు మొదటి నుంచీ తెలుగు సినిమాపై ఓ కన్నేసి ఉంచారు. కానీ కన్నడ చిత్ర పరిశ్రమకు చెందిన హీరోలు మాత్రం పెద్దగా టాలీవుడ్ పై దృష్టి పెట్టలేదనిపిస్తుంది. అర్జున్ సర్జా – ఉపేంద్ర లాంటి ఒకరిద్దరు హీరోలు తప్ప.. ఎవరూ అంతగా తెలుగులో సినిమాలు రిలీజ్ చేయలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. శాండిల్ వుడ్ హీరోలంతా ఇప్పుడు మన మార్కెట్ పై దృష్టి సారిస్తున్నారు. ప్రతీ చిత్రాన్ని తెలుగులో డబ్ చేసి విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. కుదిరితే నేరుగా సినిమాలు చేయాలని ఆలోచిస్తున్నారు. అయితే దీనికి బాటలు వేసింది మాత్రం 'కేజీఎఫ్' అని చెప్పాలి. 'కేజీఎఫ్' సినిమా కన్నడ ఇండస్ట్రీ స్థాయిని పెంచింది. యష్ మరియు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో రెండు భాగాలుగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. తెలుగు మార్కెట్ లోనూ భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో కన్నడ నుంచి వరుసగా పాన్ ఇండియా సినిమాలు వస్తున్నాయి. ఉపేంద్ర 'కబ్జా' అనే పాన్ ఇండియా మూవీతో అలరించడానికి రెడీ అవుతున్నారు. 'ఈగ' తో విలన్ గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కన్నడ హీరో కిచ్చా సుదీప్.. ఇటీవల 'విక్రాంత్ రోణ' వంటి పాన్ ఇండియా చిత్రంతో హిట్టు కొట్టాడు. 'అతడే శ్రీమన్నారాయణ' అంటూ వచ్చిన రక్షిత్ శెట్టి.. '777 ఛార్లీ' చిత్రంతో తెలుగువారికి దగ్గరయ్యాడు. ఇలా కన్నడ స్టార్లు అంతా తెలుగులో బాగానే రాణిస్తున్నారు. అయితే 'కేజీఎఫ్ 2' తర్వాత రాకింగ్ స్టార్ యష్ మాత్రం సైలెంట్ అయ్యాడు. ఈ ఏడాది ఇండియాలోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకుని.. ప్రస్తుతం పాన్ ఇండియా స్టేటస్ అనుభవిస్తున్నాడు. కాకపోతే ఇతర హీరోల మాదిరిగా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు సెట్ చేసుకోవడం లేదు. 'కేజీఎఫ్: చాప్టర్ 2' తర్వాత ఇంతవరకూ తదుపరి చిత్రాన్ని అధికారికంగా ప్రకటిచలేదు. పాన్ ఇండియా స్టార్ లాగా చాలా సౌండ్ చేస్తున్నాడు కానీ.. సినిమాని సెట్స్ మీదకు తీసుకెళ్లడం లేదు. 'కేజీఎఫ్ 2' క్రేజ్ ని క్యాష్ చేసుకొని యష్ వెంటనే మరో చిత్రాన్ని ప్రారంభిస్తారని అందరూ భావించారు. కానీ అతను మాత్రం స్లో అండ్ స్టడీ విన్స్ ది రేస్ అని నమ్ముతున్నట్లు అనిపిస్తోంది. కానీ ఫ్యాన్స్ మాత్రం త్వరలోనే నెక్ట్స్ ప్రాజెక్ట్ ని షురూ చేయాలని కోరుకుంటున్నారు. యష్ కు తెలుగులో కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. 'కేజీఎఫ్ 2' తో టాలీవుడ్ స్టార్ హీరోల రేంజ్ లో కలెక్షన్స్ కొల్లగొట్టాడు. అతని రాబోయే సినిమాలన్నీ తెలుగులోనూ భారీ ఎత్తున రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. స్ట్రెయిట్ తెలుగు సినిమా చేసిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని విశ్లేషకులు అంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

## రష్యాని సైతం షేక్ చేసేలా 'పుష్ప'?




'పుష్ప' పాన్ ఇండియాలో ఏ రేంజ్ లో బ్లాక్ బస్టర్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. ఇండియానే షేక్ చేసిన చిత్రంగా నిలిచింది. అన్ని భాషల్లోనూ సినిమా భారీ వసూళ్లను సాధించింది. హిందీ బెల్ట్ లో ఎవరు చూస్తారు? ఈ సినిమా అని విమర్శించిన నోళ్లే ప్రశంసించాయి. ఉత్తరాది మార్కెట్ లో భారీ వసూళ్లు సాధించిన తెలుగు సినిమాగా ఖ్యాతికెక్కింది. ఇలా అన్ని రకాలుగా పుష్ప రిలీజ్ తర్వాత పెను సంచలనమే అయింది. అలాగే వరల్డ్ వైడ్ పుష్పరాజ్ వ్యానరిజమ్...శ్రీవల్లి సాంగ్ ఎంతగా ఫేమస్ అయిందన్నది చెప్పాల్సిన పనిలేదు. విదేశీ క్రికెటర్లే రీల్స్ చేసే స్థాయిలో ఆకట్టుకుంది. 'పుష్ప' పై గ్రూవింగ్ నెట్టింట ఓ సంచలనమే రేపింది. అలాగే అంతర్జాతీయ వేదికలపైనా 'పుష్ప' సత్తా చాటడం మొదలు పెట్టింది. ఇప్పటికే మాస్కో అంతర్జాతీయ ఫిలిమ్స్ ఫెస్టివల్స్ లో ప్రదర్శింపబడింది. తెలుగు..ఇంగ్లీష్..రష్యన్ సబ్ టైటిల్స్ తో ప్రదర్శింపబడిన చిత్రం ఆద్యంతం జ్యూరీని ఆకట్టుకుంది. వరల్డ్ వైడ్ బ్లాక్ బస్టర్స్ విభాగంలో ప్రదర్శింబడిన విషయాన్ని ఇండియన్ ఎంబసీ ఎంతో గర్వంగా చెప్పుకొచ్చింది. ఈ నేపథ్యంలో పుష్ప మొదటి భాగాన్ని రష్యా భాషలో అనువదించి రిలీజ్ చేస్తున్నట్లు సుకుమార్ రివీల్ చేసారు. ఫిల్మ్ ఫెస్టివల్స్ లో వచ్చిన ప్రదర్శనని ఆధారంగా చేసుకుని ప్రేక్షకులు మెచ్చే గొప్ప చిత్రంగా నిలుస్తుందన్న ధీమాతో సుకుమార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అప్పట్లో బాహుబలి సినిమాని సైతం వివిధ భాషల్లో ఇలాగే రిలీజ్ చేసారు. అంతర్జాతీయ వేదికలపై ఆ చిత్రానికి వచ్చిన గుర్తింపుని గ్రహించి రాజమౌళి కొన్ని ప్రత్యేక దేశాల్లోనూ చిత్రాన్ని రిలీజ్ చేసి సక్సెస్ అందుకున్నారు. అదే తరహా స్ట్రాటజీతో ఇప్పుడు సుకుమార్ ముందుకెళ్తున్నారు. రష్యాలో వచ్చిన రెస్పాన్స్ ని ఆధారంగా చేసుకుని మరికొన్ని దేశాల్లోనూ రిలీజ్ చేసే అవకాశం లేకపోలేదు. ఇండియాలోనే సైలెంట్ గా రిలీజ్ అయి వైలెంట్ గా హిట్ అందుకున్న సినిమా ఇది. నార్త్ లో ఎలాంటి ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించకుండానే కోట్ల కనక వర్షం కురిపించింది. మరి విదేశాల్లోనూ ఆ మార్క్ సక్సెస్ అందుకుంటుందా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం పుష్ప రెండవ భాగం కోసం దేశ వ్యాప్తంగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న సంగతి తెలిసిందే. మొదటి భాగాన్ని మించి రెండవ భాగం ఉండేలా? దర్శకుడు సుకుమార్ స్క్రిప్ట్ దశలోనే చాలా వర్క్ చేసారు. అభిమానులు అంచనాలు మించి ఉంటుందని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది.

## విజయ్ నోట పూరి తరహా పాఠాలు!



రౌడీస్టార్ విజయ్ దేవరకొండ కథానాయుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లైగర్' భారీ అంచనాల మధ్య రిలీజ్ అయి ఎలాంటి ఫలితాలు సాధించిందో తెలిసిందే. ఒక్క ప్రతికూల ఫలితం విజయ్ ని ఒక్కసారిగా డౌన్ చేసింది. రిలీజ్ కు ముందు చూద్దాం..చూసుకుందాం? వంటి వ్యాఖ్యలు చేసిన హీరోనోట ఇప్పుడు పూరి తరహాలో పాఠాలు వల్లిస్తున్నారు. కష్టపడి పనిచేయండి. మిమ్మల్ని మీరు పుష్ చేసుకోండి. నైపుణ్యాల వైపు దృష్టి సారించండి. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోండి. విజయాన్ని ఆస్వాదించండి. మీకు నచ్చినట్లు జీవించండని ఇన్ స్టాలో వీడియో పోస్ట్ చేసాడు. అలాగే లైగర్ పాత్ర కి సంబంధించిన ట్రైనింగ్ వీడియోని పోస్ట్ చేసి తన కమిట్ మెంట్..డెడికేషన్ లెవల్స్ గురించి చెప్పకనే చెప్పాడు. దీంతో విజయ్ ఫ్యాన్స్ స్పందించారు. విజయ్ ఫ్యాన్స్ లో స్ఫూర్తిని నింపాలని ట్రై చేస్తే..అభిమానులు మాత్రం ఆయన్ని ఓదార్చినట్లు కనిపిస్తుంది. 'అన్నా మీరే మాస్ఫూర్తి. నువ్వు తగ్గొద్దు..అనుకున్నది త్వరలోనే రీచ్ అవుతావంటూ కామెంట్లు పోస్ట్ చేసారు. గతంలో ఎప్పుడు విజయ్ ఇలా స్పందించింది లేదు. పూరి కాంపౌండ్ లో కాలు పెట్టిన తర్వాత విజయ్ లో మార్పులొచ్చాయి. డ్యాషింగ్ డైరెక్టర్ తరహాలోనే తనలోనూ డేరింగ్ నెస్ ని చూపిస్తున్నాడు. మాట తీరు మారింది. ప్రవర్తనా విధానంలో మార్పులొచ్చాయి. మీడియా ముందు టేబుల్ పై కాళ్లు చాపుకుని మాట్లాడటం వంటి సన్నివేశాలు విజయ్ పై మీడియా సహా ప్రేక్షకుల్లో వ్యతిరేకతను తీసుకొచ్చాయి. ఓ థియేటర్ యజమాని పబ్లిక్ గానే విజయ్ యాటిట్యూడ్ పై మండిపడ్డాడు. ప్రతిగా ముంబై వెళ్లి అతనికి విజయ్ సారీ చెప్పాడు. కామ్ గోయింగ్ అనుకున్న కుర్రాడు కామ్ లెస్ అనిపిస్తున్నాడంటూ నెగిటివ్ కామెంట్లు తెరపైకి వచ్చాయి. తాజా వీడియో వెనుక ఏదైనా అంతరార్థం ఉందా? అంటూ కొందరు నెటి జనులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. మరి విజయ్ పాఠాల్ని అభిమానులు ఎలా తీసుకుంటారో చూడాలి. ప్రస్తుతం విజయ్ ఖుషీ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నాడు. అలాగే పూరి తెరకెక్కించాల్సిన మరో ప్రాజెక్ట్ 'జనగణమన' మధ్యలోనే ఆపేసిన సంగతి తెలిసిందే.

## దీపావళికి తమిళ హీరోల సినిమాలతోనే సరిపెట్టుకోవాలా..?



టాలీవుడ్ లో 'గాడ్ ఫాదర్' – 'ది ఘోస్ట్' మరియు 'స్వాతిముత్యం' వంటి సినిమాలు దసరా సీజన్ లో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నాయి. అంతకంటే వారం ముందు 'పొన్నియన్ సెల్వన్ 1' మరియు 'నేనే వస్తున్నా' వంటి రెండు తమిళ డబ్బింగ్ చిత్రాలు విడుదల కాబోతున్నాయి. అయితే ఆ తర్వాత వచ్చే దీపావళి పండక్కి ఏయే సినిమాలు వస్తాయనేది తెలియడం లేదు. ఇప్పటి వరకు తెలుగులో ఏ సినిమా కూడా దీపావళి సందర్భంగా అక్టోబర్ నెలాఖరున రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించలేదు. కానీ ఇద్దరు తమిళ హీరోలు ఈసారి ఆల్రెడీ పండుగ మీద కర్చీఫ్ వేసుకున్నారు. వాళ్ళెవరో కాదు.. డబ్బింగ్ చిత్రాలతో టాలీవుడ్ లో క్రేజ్ సంపాదించుకున్న కార్తీ మరియు శివ కార్తికేయన్. కార్తీ ప్రధాన పాత్రలో నటించిన స్పై క్రైమ్ థ్రిల్లర్ "సర్దార్" రిలీజ్ కు రెడీ అయింది. పీఎస్ మిత్రన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో కార్తీ డ్యూయెల్ రోల్ లో కనిపించనుండగా.. రాశీ ఖన్నా – రాజిషా విజయన్ హీరోయిన్లుగా నటించారు. టాలీవుడ్ లో కార్తీకి ఉన్న క్రేజ్ ని దృష్టి లో పెట్టుకుని.. ఈ సినిమా తెలుగు థియేటర్ హక్కులను అక్కినేని నాగార్జున తీసుకున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ మీదుగా తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున 'సర్దార్' సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీపావళికి రిలీజ్ అని ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరోవైపు శివ కార్తికేయన్ నటించిన తాజా చిత్రం "ప్రిన్స్" కూడా అదే రోజున థియేటర్లలోకి రాబోతోంది.

ఇది టాలెంటెడ్ హీరోకి తెలుగు డెబ్యూ. 'జాతిరత్నాలు' ఫేమ్ అనుదీప్ కేవీ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. టాలీవుడ్ ప్రొడ్యూసర్స్ సునీల్ నారంగ్ – పుస్కుర్ రామ్ మోహన్ రావు మరియు డి. సురేష్ బాబు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇలా 2022 దీపావళికి ఇద్దరు కోలీవుడ్ హీరోల సినిమాలు తమిళంతో పాటుగా తెలుగులోనూ సందడి చేయబోతున్నాయి. సాధారణంగా టాలీవుడ్ మేకర్స్ దీపావళిని డ్రై సీజన్ గా భావిస్తుంటారు. ఈ సమయంలో విడుదల చేసే సినిమాలు ఆశించిన విజయాన్ని అందించవని నమ్ముతారు. అందుకే ఈ డేట్స్ కోసం పోటీ పడలేదని భావించవచ్చు.

## సీత అప్పుడే హైక్ చేసిందా?



'సీతారామం' సక్సెస్ తో మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. అంతకు ముందు 'జెర్సీ'లో చిన్న పాత్ర పోషించినా అమ్మడు అప్పుడు? ఎవరికి తెలియదు. కానీ సీత పాత్రతో దక్షిణాది ఫేమస్ అయిపోయింది. సీత పాత్రలో ఆద్యంతం మెప్పించింది. అమ్మడి అందం అభినయంలో సాక్షాత్తు సీతనే దిగొచ్చిందా? అన్నంతగా ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసింది. 'నిక్కమైన నీలమెక్కిటి చాలు...తళుకుబెళుకు రాళ్లు తట్టడేలా'? అన్న పద్యాన్ని మరోసారి గుర్తు చేసుకునేలా చేసింది మృణాల్. అవును ఈ మధ్య కాలంలో హీరోయిన్ గా ఎంతో మంది కొత్త భామలు ఎంట్రీ ఇచ్చారు. వారంతా ఇలా వచ్చి అలా వెళ్లిపోయిన వారే. కానీ మృణాల్ మాత్రం ఒక్క సినిమాతోనే పారితోషికం పెంచేసే స్థాయికి రీచ్ అయిందంటే? అమ్మడి క్రేజ్ ఎలా ఉందన్నది అద్దం పడుతుంది. ప్రస్తుతం ఈ సొగసరికి దక్షిణాదిన అవకాశాలు క్యూ కడుతున్నాయట.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989